

# విశ్వసూక్తము

## విశ్వశాంతి సమైక్యతా శంఖారావం

**సంపుటి : 10** **మార్చి - 2019** **సంచిక : 1**

వ్యవస్థాపక సంపాదకులు : **శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ మహరాజ్**

ప్రధాన సంపాదకులు : **శ్రీ కె.వి.ఆర్. సూర్యారావు**

గౌరవ సంపాదకులు : **శ్రీ పొత్తూరి వెంకటేశ్వరరావు, శ్రీ యమ్.వి. ఆర్. శాస్త్రి**

సంపాదక వర్గము : **శ్రీ కె. వెంకట శివయ్య, శ్రీ పి.ఆర్. రావు, శ్రీ కె.కె. గుప్త,**

**శ్రీ పి.వి. రమణరావు,** ఆంధ్రభూమి ప్రతినిధి

**ఈ సంచికలో ...**

సంపాదకీయం 6

5-3-2019 నాడు 75వ జన్మదినోత్సవం సందర్భంగా స్వామి దివ్యసందేశం 10

శ్రీ వాసుదేవానంద సరస్వతీ (టెంబే స్వామి) సద్గురు చరిత్ర 12

విశ్వహృదయార్చన 22

ఆత్మబంధువు 28

గాయత్రీ మంత్రము 34

దండకం 37

వార్తలు విశేషాలు 38

విశ్వంజీ మహరాజ్ 75వ జన్మదినోత్సవ వేడుకలుగా హోమములు, యజ్ఞము, సాంస్కృతిక కార్యక్రమములు 40

విశ్వయోగి విశ్వంజీ పాదపద్మములకు సమర్పిస్తున్న కవితామాల 45

సంవత్సర చందా : రూ. 100/- మాసపత్రిక వెల : రూ. 10/-

Edited, Printed & Published by Sri K.V.R. Surya Rao on behalf
Viswamanava Samaikyata Samsat, Viswamandiram,
3rd Line, Krishnanagar, Guntur - 522 006. (A.P.) INDIA
from G - 2, Orchids, D.D.Colony, Hyderabad - 500 007
and Printed at Sri Lakshmi Graphics, 1-8-436, St No. 10, Chikkadpally,
Hyderabad-500 020. Ph : 040-6666 2976



మార్చి 5, 2019

**భగవాన్ శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ మహరాజ్** వారి

జన్మదినోత్సవం జరిగిన సందర్భంగా

దివ్యాశీస్సులనర్థిస్తూ వారి పాద పద్మాలకు

వినమ్ర భక్తి పూర్ణ హృదయంతో

నమస్సుమాంజలులు సమర్పిస్తున్నాము.

**విశ్వకుటుంబ సభ్యులు**

# జ్ఞానసూక్తమ్



**నియతం కురు కర్మ త్వం కర్మ జ్యాయో హ్యకర్మణః ।**
**శరీరయాత్రాపి చ తే న ప్రసి ద్ధ్యేదకర్మణః ॥**

– భగవద్గీత – అధ్యాయం 3, శ్లోకం 8

ప్రతి వ్యక్తికి విధ్యుక్త కర్మలు కొన్ని ఉంటాయి. కర్మ చేయడం వలన దాని ఫలితాన్ని అనుభవించాలి కదా, అందుకని కర్మలను చేయకుండా ఉండడమే మేలు కదా అని కొందరు భావించవచ్చు. కాని ఇది సరైనది కాదని శ్రీకృష్ణ భగవానుడు ఈ శ్లోకంలో అర్జునినికి వివరిస్తాడు. దైనందిన జీవితంలో వ్యక్తి తను చేపట్టిన ఉద్యోగం కారణంగా కొన్ని సందర్భాలలో ఇతరులకు బాధ కలిగించే విధంగా వ్యవహరించవలసి ఉంటుంది. అయ్యో నేను చేస్తున్న పని వలన ఇతరులకు హాని కలిగిస్తున్నానే అని భావించకూడదు. ఆ విధంగా భావించితే ఉచితమైన కర్మలను కూడా చేయలేక పోవచ్చు. కర్మరాహిత్యం ద్వారా ఆధ్యాత్మిక ఉన్నతి సాధ్యం కాదు. దేహపోషణకు కొన్ని కర్మలను ఆచరించక తప్పదు. కర్మలను ఆచరించకుండా ఏ మవిషి జీవించలేడు. కర్మలను ఆచరిస్తూనే వాటి ఫలితాల పట్ల అనాశక్తుడై ఉండాలి.

సంపాదకీయం

# 'యోగి' అమృతోత్సవం

# భగవాన్ విశ్వయోగి విశ్వంజీ 75వ జన్మదినోత్సవం

**– పి.వి. రమణరావు**

మహాపురుషులు, యోగులు, గురువులు, ఆచార్యులు నెలవైన స్థలం భారతదేశం. వేల సంవత్సరాల నుండి ఆచార్య పరంపర, గురువుల పరంపర భారత్‌లో కొనసాగుతూ వస్తోంది. భారతదేశాన్ని ముందుకు నడిపిస్తున్న శక్తి ఆచార్యపరంపరనే. మహాపురుషులు, యోగుల చల్లని చూపుల వల్లనే ఈ దేశం ప్రశాంతంగా నడుస్తోంది. ఇది కాదనలేని సత్యం. భగవంతుడు ఈ భువిపైకి ఏ రూపంలో వస్తాడో ఎవరికీ తెలియదు. మనుషుల రూపంలో అవతారం ఎత్తిన భగవంతుడు తానే భగవంతుడిని అంటూ ఏ యుగంలోనూ చెప్పుకోలేదు. రాయి రూపంలో ఉన్న 'వజ్రాన్ని' గుర్తించే శక్తి వజ్రం గురించి నైపుణ్యం, అవగాహన ఉన్నవారికే ఉంటుంది. అలాగే భగవంతుడు ఏ రూపంలో ఉంటాడో, ఏ రూపంలో జన్మించాడో గుర్తించగలవారు కొందరే. అలాంటి వారి ద్వారా మొత్తం సమాజం భగవంతుడి గురించి తెలుసుకుంటోంది. శ్రీకృష్ణుడు భగవత్ రూపమే అని కౌరవులు మరీ ముఖ్యంగా దుర్యోధనుడు మొదటనే గుర్తించి ఉంటే మహాభారత యుద్ధమే జరిగేది కాదు. దుర్యోధనుడి అహంకారం కారణంగానే మహాభారత యుద్ధం జరిగింది. సమాజాన్ని చక్కటి మార్గంలో నడిపేందుకు, అధర్మానికి హాని జరిగిన ప్రతిసారి భువిపై జన్మిస్తుంటానని భగవంతుడే స్వయంగా వెల్లడించారు. త్రేతాయుగం, ద్వాపర యుగాల్లోనే కాదు కలియుగంలో కూడా భగవంతుడు వివిధ రూపాల్లో జన్మిస్తున్నాడు.

దత్తుడి అవతారంగా భక్తులు భావించే 'విశ్వయోగి విశ్వంజీ' అమృతోత్సవం ఇప్పుడు జరుగుతోంది. 2019 మార్చి 5న 'విశ్వయోగి' 75వ జన్మదినోత్సవం. తన జన్మదినోత్సవాన్ని 'విశ్వసమైక్యతా శాంతి దినోత్సవం'గా స్వామి స్వయంగా ప్రకటించారు.

గుంటూరు నుండి చిలుకలూరిపేట వెళ్లే జాతీయ రహదారి 16 (పాత జాతీయ రహదారి 5)లో ఉన్న చిన్నకొండ్రుపాడు వద్ద ఉన్న 'విశ్వనగర్' విశ్వంజీ

ఆశ్రమం. విశ్వనగర్ లోనే స్వామి జన్మదినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారు. 'నా జీవితమే నా సందేశం' అంటారు విశ్వంజీ. మహానుభావుల అడుగుజాడల్లో నడవడం, వారి బోధనలను అమలు చేయడం వల్ల సత్ఫలితాలు వస్తాయనడంలో అతిశయోక్తి లేదు. ప్రకృతిని ప్రేమించాలని, ఆరాధించాలని, ప్రకృతిని కలుషితం చేయవద్దని స్వామి చెబుతుంటారు. భగవంతుడితో నేరుగా సంబంధం కలిగి ఉండాలని విశ్వంజీ బోధిస్తుంటారు.

**బ్రహ్మభూతః ప్రసన్నాత్మా న శోచతి న కాంక్షతి ।**
**నమః సర్వేషు భూతేషు మద్భక్తిం లభతే పరామ్ ॥**

(భగవద్గీత 18వ అధ్యాయం 54వ శ్లోకం ఇది). 'దివ్యస్థితి యందు జీవించేవారు పరబ్రహ్మానుభవనాన్ని పొంది, దేని కొరకు శోకింపక, దేనినీ వాంచింపక, సర్వజీవుల యందు సమత్వభావనను కలిగి ఉంటారు. భగవంతుడి పాదాలపై మనస్సు నిలకపోతే ఎవ్వరు కూడా బ్రహ్మభావనలో నిలిచి ఉండలేరు. అంటూ శ్రీకృష్ణపరమాత్మ ఈ శ్లోకం ద్వారా చెబుతారు. విశ్వంజీ కూడా ఇదే విషయాన్ని చెబుతుంటారు.

ప్రకృతి పంచభూతాలతో కూడుకుని ఉంది. పంచభూతాలైన భూమి, నీరు, అగ్ని, గాలి, ఆకాశాలు మన జీవనానికి మూలమైనవి. మనిషి కూడా పంచభూతాలతో కూడుకుని ఉన్నాడు. మనదేహం పంచభూతాలతో కూడుకుని ఉన్నందు వల్లనే 'దేహమే దేవాలయం-హృదయమే దైవపీఠం' అంటున్నారు వారు. మూలాధార, స్వాధిష్ఠాన, మణిపూర, అనాహత, విశుద్ధి అనేవి మనిషి దేహంలో పంచభూతాలకు కేంద్రాలని చెబుతున్నారు. పంచభూతాలతో కూడిన శరీరాన్ని పరిశుద్ధంగా ఉంచుకోవాలని, దేవాలయంలా పవిత్రంగా మార్చు కోవాలని విశ్వంజీ చెబుతుంటారు. నీతి, న్యాయం, ధర్మం, సత్యం అనే మార్గాల్లో నడిస్తే మనిషి ఉన్నత శిఖరాలవైపు పయనించేందుకు వీలవుతుందని విశ్వయోగి చెబుతుంటారు. అదే విధంగా భగవంతుడి సృష్టి అయిన పంచభూతాలు స్వచ్ఛంగా, కల్తీలేని విధంగా ఉండాలి. పంచభూతాలను ఎట్టిపరిస్థితుల్లో కలుషితం చేయడకూదని, అలా చేయడం వల్ల వాటి మధ్య సమతుల్యత దెబ్బతిని ప్రకృతి వైపరీత్యాలు వస్తాయని గత మూడు దశాబ్దాల నుండి విశ్వంజీ చెబుతున్నారు. ప్రపంచంలోని అనేక దేశాలు నేడు ప్రకృతి వైపరీత్యాలను

చవిచూస్తున్నాయి. భూకంపాలు, తుఫాన్లు, టోర్నిడోల వల్ల అనేక దేశాలు ఇక్కట్లకు గురవుతున్నాయి. హిమాలయాలతో పాటు అనేక మంచుపర్వతాలు కరిగిపోతున్నాయి. వేలాది సంవత్సరాల నుండి హిమపర్వతాలు కరగడం అన్నది లేదు. అంతరిక్షంలో ఓజోన్ పొర బలహీనం అవుతోంది. దాంతో ఎండలు విపరీతమై మండుతున్నాయి. వైపరీత్యాల వల్ల మనుషుల ప్రాణాలకు ముప్పు వాటిల్లడంతో పాటు ఆస్తులకు కూడా నష్టం జరుగుతోంది.

అందుకే పంచభూతాలు శాంతిగా ఉండాలంటూ భగవంతుడి పూజ తర్వాత శాంతి మంత్రం చదవడం భారతీయ సాంప్రదాయం.

**"పృథ్వీ శాంతిః**
**ఆపన్ శాంతిః**
**అగ్ని శాంతిః**
**వాయు శాంతిః**
**ఆకాశ శాంతిః"**

అంటూ శాంతి మంత్రం చదువుతారు. పంచభూతాలను కలుషితం చేయవద్దంటూ విశ్వంజీ మహారాజ్ చేస్తున్న బోధనలు ప్రపంచంలోని అన్నిదేశాలకు ఆచరణ యోగ్యమైనవి. భారత్, అమెరికా, రష్యా, చైనా, కొరియా, జపాన్ తదితర దేశాల అధినేతలకు అనేక పర్యాయాలు ఈ అంశంపై యోగి లేఖలు రాశారు. పంచభూతాలను సంరక్షించడం కేవలం ఒక భారతదేశంపైనో, అమెరికాపైనో మాత్రమే లేదని ప్రపంచంలోని అన్ని దేశాలు ఇందుకు నడుం కట్టాలని అవసరమైన చర్యలు తీసుకోవాలని విశ్వంజీ చెబుతున్నారు.

ప్రపంచ దేశాలన్నీ మేల్కొనాలని, చైతన్యం కావలసిన అవసరం ఉందంటున్నారు. విశ్వవ్యాప్తంగా ఉన్న దేశాలన్నీ ఐక్యంగా పనిచేయాలని (అవేక్, అరైజ్ అండ్ యునైట్) ఈ విశ్వానికి విశ్వంజీ సూచించారు. గత ఇరవై ఏళ్లుగా విశ్వంజీ అమెరికా వెళుతున్నారు. అమెరికాలోని పాలకులు, విశ్వవిద్యాలయాలు, మేధావులతో జరుపుతున్న చర్చల్లో పంచభూతాల పరిరక్షణ, విశ్వశాంతి అనే విషయాలను ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు.

## మూడు అంశాలు

పంచభూతాలను కలుషితం కాకుండా కాపాడుకోవడంతో పాటు, ప్రపంచాన్ని భయభ్రాంతులను చేస్తున్న భయంకర వ్యాధులను నివారించడం, యువత తప్పుడు మార్గాల్లో పయనించకుండా చూడటంపై ప్రపంచ దేశాలన్నీ దృష్టి కేంద్రీకరించాలని విశ్వంజీ సూచిస్తున్నారు.

## విశ్వనగర్

విశ్వయోగి విశ్వంజీ ప్రధాన ఆశ్రమంగా ఉపయోగిస్తున్న కేంద్రమే 'విశ్వనగర్'. విశాలమైన స్థలంలో విస్తరించి ఉన్న విశ్వనగర్ ప్రకృతి రమణీయతకు మారుపేరుగా విరాజిల్లుతోంది. ఏపీలోని గుంటూరు పట్టణం నుండి చిలుకలూరిపేట వెళ్లే జాతీయ రహదారిలో 16వ కిలోమీటర్ వద్ద విశ్వనగర్‌ను ఏర్పాటు చేశారు. భగవంతుడి ప్రతిరూపమే ప్రకృతి అన్నట్టు విశ్వనగర్ ప్రకృతి మధ్య ఓలలాడుతోంది. విశ్వనగర్‌లోని 'గురుపీఠం'లో స్వామి ఉంటారు. గురుపీఠం సమీపంలో 'విశ్వ మానవ సమైక్యతా స్థూపం' (విశ్వమందిరం) నిర్మించారు. ప్రపంచంలోని అన్ని మతాలు సమానమే అని చాటిచెప్పేందుకే విశ్వమానవ సమైక్యతా స్థూపాన్ని నిర్మించినట్టు స్వామి చెబుతున్నారు. హిందూ, ముస్లిం, క్రిష్టియన్, జోరాష్ట్ర, సిక్కు, బౌద్ధ, జైన్ మతాలతో పాటు మతం అంటే నమ్మకం లేని నాస్తికుల పేర్లతో ద్వారా ఏర్పాటు చేశారు. ఏ ద్వారం నుండి వెళ్లినా చివరకు చేరేది ఒకే చోటికి అని చాటి చెప్పడమే విశ్వమానవ సమైక్యతా స్థూపం నిర్మాణం ఉద్దేశం. విశ్వనగర్ ఆవరణలో విశాలమైన ఆసుపత్రి ఉంది. ఈ ఆసుపత్రిలో పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. మాతా, శిశు చికిత్సా కేంద్రంగా ప్రత్యేకంగా దీనికి పేరుపెట్టారు. గణేశుడి ఆలయం, సుబ్రహ్మణ్యేశ్వరుడి ఆలయం ఉన్నాయి. హనుమంతుడి భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. సమావేశాల నిర్వహణకు ఆడిటోరియం నిర్మించారు. హోమాలు నిర్మించేందుకు ప్రత్యేకంగా హోమమందిరాన్ని నిర్మించారు. స్వామి వద్దకు వచ్చే భక్తులు నివాసం ఉండేందుకు గెస్ట్‌హౌస్‌లు ఉన్నాయి. గోశాల ప్రత్యేకంగా ఉంది. దత్తాత్రేయుడి అవతారాలను తెలియచేసే నిర్మాణాలు ఉన్నాయి. విశ్వశాంతికి కేంద్రంగా విశ్వనగర్‌ను విశ్వయోగి మారుస్తున్నారు.

# 5-3-2019 నాడు 75వ జన్మదినోత్సవం సందర్భంగా స్వామి దివ్యసందేశం

ప్రేమ మూర్తులారా,

ఈ రోజు నుంచి ఒక శాశ్వతమైన పరిణామం ఏర్పాటు అవుతున్నది. 1944 సంవత్సరం మార్చి 5న గుంటూరులో ఆస్పత్రిలో ఈ యొక్క శరీరం ఈ పుడమి మీద ప్రపంచంలోకి ఒక నిర్దిష్టమైన సంకల్పంతో వచ్చింది. అప్పుడు పుట్టిన పిల్లలు ఎలా ఉంటారో మీకు తెలుసు. హే భగవన్ కణకణంలో విరాజిల్లుతున్నటువంటి విశ్వస్వరూపమైనటువంటి ఈ ఆకారాన్ని ఎందుకని ఈ భూమి మీదకు తీసుకువచ్చావు. ఏదో ఒక సంకల్పం, ప్రణాళిక ఉంది. There is some plan behind this. He wants to do something for the society through this body. అలాగే నువ్వే నీ శక్తిని ఈ శరీరంలో నిలిపి, అడుగు అడుగునా ఏవిధంగా చేయాలో నీవు సంకల్పించిన విధంగా చేసుకుంటూ వచ్చిఈ రోజున విశ్వయోగి విశ్వంజీ మహరాజ్ అని అందరు పిలిచే స్థాయికి తీసుకుని వచ్చావు. ఎందుకు, ఏమిటి అని విశ్వయోగి విశ్వంజి ఒంటరిగా ఉన్నప్పుడు తనలో తాను భగవంతుడిని ప్రార్థిస్తూ అడుగుతూ ఉంటాడు, అనుభవంలోకి తెచ్చుకుంటాడు.

ఉన్నది ఒకే శక్తి. ఆ శక్తే మానవరూపంలో వస్తున్నది. ఈ అనంతమైన సృష్టిని ఏర్పాటు చేసినటువంటి ప్రకృతిని ప్రసాదించినటువంటి పరమాత్మ మానవరూపంలో రావడం దేనికి. రాకుండానే చేయచ్చు కదా. మానవరూపంలో అవతారంగా వస్తున్నాడంటే దాని వెనక ఏదో ప్రణాళిక ఉంది. మనిషికి ఏదో చెప్తున్నాడు. మనిషికి ఏదో సందేశం ఇవ్వాలనుకున్నాడు. తాను ఆదేశించి ఈ విధంగా ఆదేశించానని చెప్పాలనుకుని చేసాడు. మనిషి మనిషిని సరిదిద్దు కోవాలి. మనిషిని మనిషే ఉద్ధరించాలి. మానవరూపంలో దైవికశక్తి నిత్యం నీలోనే ఉన్నాను. కాబట్టి నువ్వు చక్కగా ముందు నిన్ను నువ్వు బాగుచేసుకో. నీ ఇంటిని బాగుచేసుకో. సమాజాన్ని బాగుచేయడంకోసం సమాజ ఉద్ధరణకి మళ్ళీ భగవంతుడు రాకుండా ఆ భగవంతుడి యొక్క శక్తి ఈయొక్క శరీరంలో

నిక్షిప్తం చేసి నడిపించుకుంటూ వచ్చి గురువుయొక్క అనుగ్రహంతో బీజ రూపంలో ఆ శక్తి మంత్రరూపం దాల్చి తద్వారా72 వేల నాడులను జాగృతం చేసి, పటిష్టం చేసి, ఒక ప్లాను ప్రకారంగా హృదయంలోని హృద్గ్రంధిని, మెదడులోని చిద్గ్రంధిని, వెన్నెముకలోని రుద్రగ్రంధిని, వాటిలో దాగివున్న ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తులను జాగృతం చేసి, ఆ గ్రంధులను విచ్ఛేధనం చేసి చక్కగా దివ్యమైన విశ్వశక్తితో అనుసంధానం చేస్తున్నావు. ఎందుకు ఇదంతా చేస్తున్నావు. There is a plan behind this. మీరనుకుంటారు ఇలా ఎందుకని చేస్తున్నాడు అని. అది ఈ వ్యక్తియొక్క సంకల్పం కాదు. ఆ యొక్క సంకల్పం ప్రకారం ఏమి ఆదేశిస్తే, ఏమి చేయమంటే అది చేసుకుంటూ పోతుంది.

ఇదంతా అత్యద్భుతంగా ఆమలుపరుస్తూ ఈ స్థాయిలో జరుపుతున్నది ఈ శరీరం కాదు. ఏ వ్యక్తి అయినా సర్జను అయినా ఆపరేషను చేస్తున్నాడంటే అది ఆ శరీరం కాకుండా, మనసులోఉన్నటువంటి సర్జికల్ నాలెడ్జి ఏదయితే వుందో దాని వలన చేయగలుగుతున్నాడు కాని అది పక్కకు పోతే ఏమి చేయలేడు. ఇది కూడా అంతే. దేదీప్యమైనటువంటి ఆ శక్తితో సంబంధం వున్న వ్యక్తులయొక్క అయస్కాంత వలయం (magnetic field) లో చక్కగా జరుగుతుంది. హే భగవన్ 75 సంవత్సరాలు నిండి 76వ సంవత్సరంలోకి అడుగు పెట్టినది ఈ శరీరం మాత్రమే కాని ఆ శరీరంలోని శక్తి అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు చక్కగా, చిరంజీవిగా immortal గా ఉంది. మీరందరు check చేసుకోవచ్చు. ఏదయితే భగవంతుడి సంకల్పం వుందో, దేనికోసమైతే ఈ శరీరంలో శక్తిని ప్రసరింప జేసి ఈ ఆకారం తీసుకువచ్చాడో నూటికి నూరుపాళ్ళు విజయం సాధిస్తాము. విశ్వశాంతిని తీసుకురావడానికి, విశ్వసమైక్యత తీసుకుని రావడానికి మాటలలో చెప్పినది మీకు అర్థమైతే నా సందేశం ఏమిటో, నా ధ్యేయం ఏమిటో మీకు తెలుస్తుంది. Awake, arise and, unite for protecting the mother earth. చూస్తూనే ఉన్నాము. భారత దేశం ఒక శక్తివంతమైన దేశంగా మారుతుందని చెప్తే ఎవరు నమ్మలేదు. సమైక్యమై ఈ విశ్వనగరును చక్కగా అత్యద్భుతమైన అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా, మానవతాకేంద్రంగా తీర్చిదిద్దుకుందాం. స్థూపంలో పైన అద్దాల గది ఆవిష్కరించబడింది. అందులో మిమ్మలని మీరు అనేక రూపాలుగా చూస్తారు. అదే ఆధ్యాత్మికత. అందరికి దివ్యమైన ఆశీస్సులు.

# శ్రీ వాసుదేవానంద సరస్వతీ స్వామి

## (టెంబే స్వామి)

## సద్గురు చరిత్ర

## పదమూడవ అధ్యాయము

- శ్రీ జి.వి.ఎల్.ఎన్. విద్యాసాగర శర్మ

(గత సంచిక తరువాయి)

### భాస్కరరావు

ఆవిధముగా సంచారము చేయుచు ఒకనాడు మహారాజ్ "ఫిచోరా" యను గ్రామము చేరిరి. అక్కడ కొన్ని దినములు నివసించిరి. నిత్యము వారు అధికారులకు ఉపనిషద్ధర్మములు బోధించుచుండిరి. సాయంకాలములందు పురాణములు చెప్పుచుండిరి. ఆ గ్రామములో మామ్లేదార్ బంధువైన భాస్కరరావుకు అపస్మార వ్యాధి యుండెడిది. ఎన్నియుపాయములు చేసినను అది తగ్గలేదు. ఒకనాటి సాయంకాలము పురాణము జరుగుచున్న వేళలో మహారాజ్ యొద్దకు ఆయనవచ్చిన "నా బాధ తీర్చు"దని అడుగుచున్నంతలో అప్పుడప్పుడు అతనిని పుట్టి పీడించుచున్న పిశాచము అతనిని ఆవేశించెను. అతడు ఒడలు తెలియక నోటికి వచ్చినట్లు పిచ్చిపిచ్చిగా వాగుట మొదలుపెట్టెను. అప్పుడు మహారాజ్ "ఈ వేళ ఏమి చెప్పుటకును వీలులేదు. రేపు రమ్ము, విచారించెద"ననిరి. ఆ పిశాచము అతనిని వదిలెను. అతడు ఇంటికిపోయెను. మరునాడు పురాణము ప్రారంభించుటకు ముందే మహారాజ్ దగ్గరకు అతడు పోయెను. అన్ని విషయములు సవిస్తరముగా తెలిపెను. ఆ వేళలో పిశాచ మాయనను తిరిగి ఆవేశించెను. మహారాజ్ ఆ పిశాచమును చూచి "నీవెందుకు ఇతనిని బాధించుచున్నా?"వని అడిగిరి. ఆ పిశాచము "నేనే రావిచెట్టు మీద నివసించుచుంటినో ఆ చెట్టుక్రింద ఈ బ్రాహ్మణుడు మూత్రవిసర్జన చేసి అపవిత్రము చేసెను. అందుకు నేను వీనిని బాధించుచున్నా"నని చెప్పెను. "తెలియక చేసినవారిని బాధపెట్టుట మంచిదికాదు. వెంటనే ఈయనను వదలిపెట్టుము. లేనిచో నీకు శిక్ష తప్ప"దని మహారాజ్ పలికిరి. ఆ పలుకులు

విని పిశాచము భయపడి "స్వామీ! నేను నిస్సంతానముతో మరణించితివి. నాకు ఉత్తరకర్మలెవ్వరును చేయలేదు. అందులకే పిశాచ జన్మము వచ్చెను. ఈ భాస్కరరావు శ్రీమంతుడు. కనుక ఈయనచేత నారాయణ బలిదయచేసి చేయింపుడు. నాకు విముక్తి లభించు"నని ప్రార్థించెను. మహారాజ్ దయగలవారై భాస్కరరావుచేత యథావిధిగా ఆ పిశాచమునకు ఉత్తరకర్మలన్నియు జరిపించి, నారాయణ బలి చేయించిరి. పిశాచమునకు విముక్తి కలిగెను. దానితోబాటు భాస్కరరావుకు గల అపస్మార వ్యాధి గూడ తొలగిపోయెను.

## మసీదు పునరుద్ధరణ

ఫిచోరా గ్రామము నుండి మహారాజ్ కరేరగ్రామము చేరి, అచ్చట కొన్ని రోజులుండిరి. మహారాజ్ రాక విని అనేకులు వారి దర్శనార్థము వచ్చుచుండిరి. ఒకసారి ఒక స్త్రీ ఆయన దగ్గరకు వచ్చెను. ఆమెను పిశాచమొకటి పట్టి వేధించు చుండెను. పిశాచము పట్టనప్పుడు ఆమె మామూలుగా ప్రవర్తించుచుండెను. మహారాజ్ తన దగ్గరున్న చిన్న దత్తమూర్తిని పూజించుమని ఆమెకు చెప్పిరి. ఆమె పూజ చేయవలయునని ఊదుబత్తి వెలిగించెనో లేదో వెంటనే పిశాచము ఆమె మీదికి వచ్చెను. ఆమె తల ఊపుచు రోదించుట ప్రారంభించెను. జనులందరు ఆమెచుట్టు మూగిరి. మహారాజ్ ఆ పిశాచము పట్టిన స్త్రీని జూచి "నీవెవ్వరు? ఈమె నెందుకు బాధించుచున్నా?"వని ప్రశ్నించిరి. అప్పుడా పిశాచము "నేను ఇక్కడకు సమీపములోనున్న మసీదు యజమానురాలైన జింద్ను, ఆ మసీదు దగ్గర ఈమెను పట్టుకొంటిని. ఈమె భర్త భాగ్యవంతుడు. నా మసీదు బాగుచేయించిన ఈమెను నేను వదిలిపోయెద"నని చెప్పెను. అది విని మహారాజ్ "ఈ స్త్రీని నీవు పట్టుకొని వేధించుచు, ఆమె మూడు గర్భములను విచ్ఛిన్నము చేసితివి. అంతటి ఘోరకృత్యము నీవు చేసినందువలన మసీదు బాగుచేయించుమని ఈమె భర్తకు నేను చెప్పను. నీవు నోరుమూసుకొని వెళ్ళిపొ"మ్మని కోపించి పలికిరి. ఆ పిశాచము తప్పు క్షమించుడని ప్రార్థించి "మసీదు నెటులైనను బాగుచేయించు"డని వేడుకొనెను. అప్పుడు మహారాజ్ ఆ స్త్రీ యొక్క భర్తను పిలిపించి, పిశాచము యొక్క కోరికను తెలిపి "వెంటనే మసీదును బాగు చేయించు" మని ఆజ్ఞాపించిరి. మసీదు పునరుద్ధరించగనే ఆమెను వదిలి ఆ పిశాచము వెడలిపోయెను.

## దత్తలీల

ఆ గ్రామము నుండి కాలినడకన కాశీకి పోవలయునని మహారాజ్ బయలుదేరిరి. అందరును ఆయనను జూచి "స్వామీ! రైలుమార్గము ఏర్పడిన తరువాత నెవరును కాశికి నడిచిపోవుటలేదు. మార్గము చాల దుర్గమమైనది. దారిలో ఎన్నో అడవులు, నదులు, క్రూరమృగములుండును. ప్రయాణములో రెండు రోజులకైనను ఒక యూరు రాదు. దయచేసి మీరు రైలుమీద పొం"డని ప్రార్థించిరి. అది విని ఆయన "దత్తప్రభువు ఆజ్ఞానుసారము ఇంతవరకు ప్రయాణములన్నియు కాలినడకనే చేసితివి. ఏ వాహనము నేనుపయోగించి యుండలేదు. ఇక ముందు కూడా నిట్లే కొనసాగగలదు. దత్తుని రక్షణయుండగా భయపడవలసిన పనిలే"దని పలికి ప్రయాణమయ్యెను. కొంతదూరము పోవు సరికి వారు దారితప్పిరి. అన్నియు గుట్టలు, అడవి ప్రదేశము. మకాము చేయుటకు కనుచూపు మేరలో గ్రామమే కనిపించలేదు. అప్పుడు దత్తప్రభువు ఒక చిన్న కిరాత బాలుని వేషముతో మహారాజ్ దగ్గరికి వచ్చి "నీవు కాశికి పోవుచుంటివా? దారి నేను చూపించెదను. నా వెంటర"మ్మని ఆయనకు దారి చూపుచు ముందుకు సాగెను. మహారాజ్ ఆ పిల్లవాని వెనుకనే పోవుచుండిరి. ఒక గుట్టవారికి అడ్డము వచ్చెను. ఆ పిల్లవాని వెంట మహారాజ్ గుట్టపైకెక్కి క్రిందికి దిగిన వెంటనే ఒక యూరు కనిపించెను. ఆ పిల్లవాడా గ్రామమును జూపి, "ఆ గ్రామము నుండి మీరు సులభముగా కాశికి పోవచ్చు"నని పలికి అదృశ్యమయ్యెను. ఆ పిల్లవాడు చూపిన గ్రామమునకు మహారాజ్ చేరిరి. ఎవరికైనను ఆ గ్రామము చేయవలయునన్న మూడురోజుల ప్రయాణము చేయకతప్పదు. అట్టిది ఆ పిల్లవాడు చూపిన మార్గమున ప్రయాణించుటచే ఒకటిన్నర గంట కాలములోనే ఆ యూరు మహారాజ్ చేరిరి. ఆ వింతవిని ఆ గ్రామములోని వారందరును అది దత్తలీల యని భావించిరి.

## బ్రహ్మగ్రహ పీడానివారణ

అచ్చట నుండి మహారాజ్ ప్రయాణము చేయుచు మెల్లగా "జాలవణ్" యను గ్రామము చేరుకొనిరి. ఆ గ్రామస్థుల బలవంతుమచే అచ్చట కొన్నాళ్ళు నివసించిరి. ఆయన నిత్యము నియమపూర్వకముగా వేదములను, ఉపనిషత్తు

లను విద్యార్థులకు బోధించుచుండిరి. రాత్రి వేళలయందు పురాణము చెప్పుచుండిరి. అంతలో "దాసనవమి" ఉత్సవము వచ్చెను. అందుకొఱకై ఆయన "దాసబోధ" పురాణము చెప్పవలయునని నిశ్చయించెను. ఆ పురాణము చెప్పుట ఆ గ్రామములోని ఒక పండితునకు యిష్టము కాలేదు. ఆయనకు తాను సంస్కృతము నేర్చుకొన్న వాడనను అభిమానముండెను. దాసబోధ ప్రాకృత భాషలో వ్రాయబడినది. ప్రాకృతభాషలో వ్రాయబడిన గ్రంథములన్నియు సంస్కృత భాషరాని వారికే"నని ఆయన భావన. సంస్కృతము వచ్చినవారికి ప్రాకృత భాషతో అవసరములే"దని ఆయన అనుకొనుచుండెను. ఆ మాటలనే నలుగురితో అనజొచ్చెను. ఆ విషయమును మహారాజ్ గ్రహించి, ఆ నాటి రాత్రి దాసబోధ పురాణము చెప్పునప్పుడు ఒక వేదవాక్యమును దాసబోధ గ్రంథములోని విషయమునకు జోడించి, తులనాత్మకముగా వివరించి చెప్పి, ఆ పండితుని జూచి, "శాస్త్రీ! నీవు సంస్కృత పండితుడుడవుగదా! ఇప్పుడీ దాసబోధ విషయమునకు వేదవాక్యమునకు భేదమేమైనా కలదా?" అని ప్రశ్నించిరి. "ఏమియును భేదములేదు. సంస్కృతము రానివారికే ప్రాకృత గ్రంథములని భావించుట పొరబాటు" అని ఆయన తన తప్పు నొప్పుకొని లెంపలు వేసుకొనెను. "గ్రంథములు చదువుచున్నప్పుడు ఇవి సంస్కృతములో వ్రాయబడినవా? లేక ప్రాకృతములో వ్రాయబడినవా? అను ఆలోచన పనికిరాదు. భాషకుకాక అందలి విషయములకే మనము ప్రాధాన్య మీయవలెను. సమర్థ రామదాసస్వామి వారు సాక్షాత్తు మారుతి అవతారము ఆయన శ్రీరామచంద్రుని ముఖ్యభక్తులు. విషయమెల్లరకును సుబోధకము కావలయునని దాసబోధను ప్రాకృతములో రచించి శాస్త్రీయ ప్రామాణికముగాజేసిరి. ఇది మహాప్రసాదమైన గ్రంథము. కలియుగములో ఆచారధర్మములు లోపించినవి. ఇప్పుడు వేదపఠనము చేయరాదు. వేదములకు బదులుగా ఈనాడు కొందరు సాధుపురుషులు చేసిన మహాప్రసాద గ్రంథములు ఉపయోగపడుచున్నవి. దీనిని నీవు అనుభవములోనికి తెచ్చుకొనవలెను. నీవు వేదాధ్యయనపరుడవుగదా! నీ శక్తి యేమైనది? నీ యింటిలోని బ్రహ్మగ్రహమును నీవు వదిలించుకొన్నావా? నేను చెప్పినదంతయు వాస్తవమే కదా! కనుక నీ పిచ్చి ఆలోచనలిక కట్టిపెట్టి భాషా వ్యామోహము నిప్పటికైనను వదలిపెట్టుము. నీవు మహారాష్ట్రములో

వ్రాయబడిన గురుచరిత్ర సప్తాహము విధిగా జేసిన మీ యింటిలోని బ్రహ్మ గ్రహము తొలగిపోవును. మీ కష్టములు తీరగలవు.” అని మహారాజ్ బోధించిరి. మహారాజ్ దయవలన ఆ పండితుని మనస్సు మారిపోయెను. ఆయన ప్రాకృత గురుచరిత్ర సప్తాహము చేసినంతనే ఎన్నాళ్ళనుండియో ఆయన యింట గల బ్రహ్మ గ్రహపీడ వదలిపోయెను. గురుచరిత్ర మాహాత్మ్యము ఆయనకు బాగుగా తెలియవచ్చి, గురుచరిత్ర పారాయణము తన నిత్య నియమముగా ఆయన పెట్టుకొనెను. అదేవిధముగా ఇతర సత్పురుష ప్రాకృత గ్రంథములను చదువుట కూడా అతడు ప్రారంభించెను. అనుభవపూర్వకముగా ఆ గ్రంథముల విలువ తెలుసుకొన్న తర్వాత ప్రాకృత గ్రంథముల నెన్నడును ఆయన నిందించిన పాపమున పోలేదు. ఆ సమయముననే ఆర్యసమాజమునకు చెందిన గణపతిరావు గదిరేయను ఒక బ్రాహ్మణ వకీలు మొదట నాస్తికుడైనను, తరువాత మహారాజ్ దగ్గర ఉపదేశలాభము పొంది దైవభక్తి గల వాడయ్యెను.

అవధూత చింతన శ్రీ గురుదేవదత్త

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

పదమూడవ అధ్యాయము సంపూర్ణము.

# పదునాల్గవ అధ్యాయము

## రెండవ చాతుర్మాస దీక్ష-బ్రహ్మావర్త్ (శక సం॥ 1814)

## పురాణ ప్రవచనము

మహారాజ్ జాలవణ్ నుండి బయలుదేరి సంచారము చేయుచు బ్రహ్మావర్తము చేరిరి. బ్రహ్మావర్తము వచ్చుట మహారాజున కది ప్రథమ పర్యాయము. ఆ ప్రయాణములో ఎనిమిది నెలలు వారచ్చటనే యుండవలసి వచ్చెను. అంతాజీ పంత్ రేవులో నున్న రామమందిరము సమీపమున, ఒక చిన్న గుడిసెలో వారు నివసించుచుండిరి. నిత్యము శౌచ ముఖ మార్జనము, స్నానముచేసి, తలుపులు మూసికొని, భిక్షా సమయ పర్యంతము అచ్చటనే ఆయన యుండెడివారు. మధ్యాహ్నము గంగానదిలో స్నానముచేసి, అనుష్ఠానము

చేసుకొని, మూడిండ్లకు పోయి భిక్ష తీసుకొని తమ గుడిసెకు వచ్చెడివారు. తిరిగి సాయంకాలము వరకు తలుపులు మూసుకొని లోపలనే యుండెడివారు. ఆ ప్రకారము ఎనిమిది మాసములు గడచినవి. ఆ కాలములో మహారాజ్ సంగతి ఎవరికిని తెలియలేదు. చాతుర్మాసదీక్ష ప్రారంభము కాగానే పురాణము వినుటకు మందిరములోనికి వారు పోవుట మొదలుపెట్టిరి. ఒకటి రెండు రోజులు గడచిన తరువాత ఒకరోజు ఆయన పౌరాణికుని జూచి "రేపు మీ పురాణమైన తరువాత నేనొక శ్లోకము చెప్పెదను, అవకాశమీయవలయు"నని అడిగెను. పౌరాణికుడందులకు సమ్మతించి "రేపు మీకు మహారాజ్ పురాణము చెప్పు"నని శ్రోతలకు తెలియజేసెను. మరునాడు పౌరాణికుడు పురాణము చెప్పుట ముగించిన తరువాత మహారాజ్ ఒక శ్లోకము చదివి దాని అర్థమును అపూర్వముగా వివరించిరి. దానిని విని మహారాజ్ పాండిత్యమును, యోగ్యతను జూచి ఎల్లరు ఆశ్చర్యపడిరి. మహారాజంతటి వారిముందు తన పాండిత్య మేమి పాండిత్యమని భావించి పౌరాణికుడు "ఈ రోజుతో నేను పురాణము చెప్పుట పూర్తియైనది. రేపటి నుండి ఇచ్చట పీఠము ముందు మహారాజ్ ఉపవిష్టులై మనకెల్లరకు పురాణము చెప్పగలరు. వారి పురాణము విను భాగ్యము కలిగిన మనమందరము ఎంతయో అదృష్టవంతులము" అని పలికి మహారాజ్‌ను నిత్యము పురాణము చెప్పుడని ప్రార్థించెను. అందులకు మహారాజ్ అంగీకరించిరి. ఆ విధముగా అచ్చట మహారాజ్ చెప్పుట ప్రారంభించిరి. జనులు తండోపతండములుగా పురాణము వినుటకు వచ్చుచుండిరి. దత్తప్రభువు ఆజ్ఞానుసారము సమస్తము నిర్విఘ్నముగా జరుగుచుండెను. కొందరు విద్యార్థులు అధ్యయనార్థము మహారాజ్ దగ్గరకు వచ్చుచుండిరి. జ్యోతిషము, యాజ్ఞికము, యోగము, వేదాంతము ఇత్యాది విషయములను మహారాజ్ విద్యార్థులకు బోధించుచుండిరి. మంచి గంధపు తావివలె మహారాజ్ మహిమలు నలుదిశలకు వ్యాపించెను.

## గ్వాలియర్ పండితుడు

ఆషాడ శుద్ధ పౌర్ణమినుండి మహారాజ్ చాతుర్మాస్యదీక్ష ప్రారంభించిరి.

దత్తప్రభువు ఆజ్ఞపై అక్కడ మహారాజ్ 18 నెలలుండిరి. అచ్చట మహారాజ్ ఎందరకో సన్మార్గము నుపదేశించిరి. అందువలన వారందరికి వర్ణాశ్రమముల మీద శ్రద్ధ కలిగెను. ఊరూర ఆయన కీర్తిచంద్రికలు వ్యాపించెను. గ్వాలియర్ నుండి గోపాలచార్యులను ఒక మహాపండితుడు మహారాజ్ ప్రఖ్యాతిని విని వారిని చూడవలెనని వచ్చెను. అప్పుడు సాయంకాలమగుటచే మహారాజ్ పురాణము చెప్పుచుండిరి. ఆ పండితుడు మందిరములో ఒక పక్క నిలబడి వారు చెప్పుచున్న పురాణమును శ్రద్ధతో వినసాగెను. ఆ పండితుని చూచి, మహారాజ్ పురాణము చెప్పుట పూర్తిచేసి, ఆయనను తీసికొని తమ గుడిసెలోనికి పోయిరి. వారివెంట వచ్చిన వారందరు వెలుపలనే నిలచిరి. గోపాలాచార్యులు, మహారాజ్ గుడిసెలో చాలాసేపు ఏదో చర్చించుకొనిరి. మహారాజ్ చెప్పిన దానితో గోపాలచార్యులు సమాధానపడి, సంతృప్తులై వారి ఆజ్ఞ తీసుకొని వెడలిపోయెను.

## దత్తపురాణ రచన

బ్రహ్మావర్తములో నుండగనే మహారాజ్ దత్తపురాణమను నొక గ్రంథమును సంస్కృతములో విరచించిరి. ఆ గ్రంథములో 3500 శ్లోకములు గలవు. ప్రతి శ్లోకమునకు విశేషముగ టీక వ్రాసిరి. మొత్తము దానిలో 64 అధ్యాయయములు గలవు. అందులో 8 అష్టకములుండెను. ఋగ్వేదము ననుసరించి ఆ గ్రంథరచన సాగెను. ఋక్సంహితలో ప్రత్యేకాధ్యాయము యొక్క ప్రారంభము, దత్తపురాణము లోని అధ్యాయము యొక్క ప్రారంభము ఒకే మాదిరిగా నుండెను. మొదటి అధ్యాయము ప్రత్యేక శ్లోకములో ఒకటి రెండు ఋక్ పదములు చేర్చి మహారాజ్ స్తుతి చేసిరి. దానిని "వేదస్తుతి" అందురు. అప్రతిమానమైన ఆ ఉద్గ్రంథమును మహారాజ్ బ్రహ్మావర్తములో పవిత్ర గంగాతీరమున, ద్వితీయ చాతుర్మాస దీక్షా సమయమున అద్వితీయముగా విరచించిరి.

అవధూత చింతన శ్రీ గురుదేవదత్త

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

పదునాల్గవ అధ్యాయము సంపూర్ణము.

# పదునైదవ అధ్యాయము

## మూడవ చాతుర్మాస దీక్ష – హరిద్వార్ (శక సం॥ 1815)

## బదరీయాత్ర

బ్రహ్మావర్తము నుండి మహారాజ్ బయలుదేరి గోకుల్, మధుర, బృందావనము మున్నగు ప్రదేశములు సంచరించుచు, శక సంవత్సరము 1815 వైశాఖ శుద్ధ పౌర్ణమినాటికి హరిద్వారము చేరుకొనిరి. అచ్చట గంగా తీరమున నున్న అహల్యాబాయి ధర్మశాల దగ్గరగల దత్తమందిరములో మకాము చేసిరి. ఆ సమయమునందు అక్కడ శారదా పీఠాదీశ్వరులైన శ్రీ రాజరాజేశ్వరస్వామి శంకరాచార్య నివసించుచుండిరి. ఆయన బలవంతము చేయుటచే చాతుర్మాస దీక్ష అచ్చట చేయుటకు మహారాజ్ నిశ్చయించిరి. చాతుర్మాస సమయములో శ్రీస్వామికి ఉపనిషద్ భాష్యము వినిపించి, భాద్రపద పౌర్ణమి తరువాత బదరికాశ్రమయాత్రకు మహారాజ్ బయలుదేరిరి.

## బల్వంతరావ్ వృత్తాంతము

దారిలో మహారాజ్‌ను నర్మదా తీరముననున్న 'బాలోథె' గ్రామస్థులైన బల్వంతరావ్ ప్రభృతి యాత్రీకులు కలసిరి. ఆ విధముగా వారు ప్రయాణము చేయుచుండగా దారిలో బల్వంతరావ్‌కు చలిజ్వరము వచ్చెను. అతనికి డాక్టరు పొరబాటున సోమల్ అను పేరుగల మాత్రలిచ్చెను. అవి తీసుకొన్న తరువాత అతని పరిస్థితి విషమించెను. నడవలేక ఒక డోలీ మాట్లాడుకొని, అందులో కూర్చుండి అతడు పోవుచుండెను. ఆ సోమల్ గోలీలు వాడుటచే విపరీత పరిణామము కలిగి, విరేచనములగుట మొదలుపెట్టెను. ఆ పాదమస్తకము శరీరమున మంటలు పుట్టెను. ఆ తాపాతిశయమును భరించలేక ఒక నీళ్ళమడుగు దగ్గరకు తనను తీసుకొని పొమ్మని డోలీ మోయువారికి ఆతడు చెప్పెను. వారట్లు చేయగనే బల్వంతరావ్ వెంటనే ఆ నీటిలోనికి పోయి కూర్చుండెను. అది చూచి డోలీ మోయువారు భయపడి పారిపోయిరి. మహారాజ్‌కు ఆ విషయము తెలియగనే వెంటనే పోలీసులకా వార్త తెలిపి ఆ

డోలీ వాండ్రను పట్టి తెప్పించి, తాము పోదలచుకున్న చోటుకు బల్వంతరావును తీసుకొని పొమ్మని ఆయన చెప్పెను. బల్వంతరావును చూచి "నీకీ పరిస్థితి ఎందుకు కలిగినది? మందు ఏమైనను తీసుకొన్నావా? అని ప్రశ్నించిరి. బల్వంతరావుకు మెడ బాగుగా వాచి యుండుటచే మాట్లాడలేక సైగల ద్వారా తెలిపెను. ఉత్తరీయపు కొంగున మూటగట్టిన గోలీలను మహారాజ్‌కు చూపించెను. ఆ మాత్రలు చూడగనే మహారాజ్ ఆశ్చర్యపడి "ఇది సాక్షాత్తు సోమల్ విషము. దీని పీడ వదలుటకు నెయ్యి బాగుగా తినవలెను" అనిరి. ఎంత ప్రయత్నించినను అక్కడ వారికి నెయ్యి దొరకలేదు. చేయునదిలేక అతనిని డోలిలో కూర్చుండబెట్టి మహారాజ్ గమ్యస్థానము చేరిరి. అప్పుడు బల్వంతరావు స్మృతిలో లేకుండెను. ఆ రాత్రివేళ విపరీతముగా చలివేయుచుండెను. ఆ చలి బాధను సహించి, అతనిని సేవించుటకు దగ్గర ఒక్కడుగూడ లేకపోయెను. చివరకు మహారాజ్ స్వయముగా బల్వంతరావు ప్రక్కన కూర్చుండి ఆ రాత్రియంతయు సేవలు జేసిరి. మాటిమాటికి బల్వంతరావుకు విరేచనములగు చుండెను. బట్టలుతుకువారు లేకుండిరి. మహారాజే అతని బట్టలుతికి, ప్రక్క సరిజేసి, మంచి బట్టలు తొడిగి ఉపచారములు చేసిరి. అర్థరాత్రివేళ బల్వంతరావుకు తెలివివచ్చి, నీరసముగా "నాకు ఆకలి వేయుచున్నది. తినుటకేమైనను కావలె"నని అడిగెను. మహారాజ్ లేచి, సమీపముననున్న మిఠాయి దుకాణము దగ్గరకు పోయి, పెద్దగా "నారాయణా! నారాయణా!" అని కేకలు వేసిరి. ఆ కేక విని, షాపు యజమానులు లేచివచ్చి "ఇంత రాత్రివేళ కేకలు పెట్టి మా నిద్ర పాడుచేయుచున్నావెందు?"కని కోపించిరి. "పాపము! దిక్కులేని బీద బ్రాహ్మణుడు జ్వరతీవ్రతలో నున్నాడు. అతనికి ఆకలైనది. అతనికిని నాకు ఏమియు సంబంధము లేదు. అయినను సమయమునకు బంధువులు దగ్గర లేనందున అతడి బాధ చూడలేక నేను సన్న్యాసినైనను ఈ సమయములో కొంత మిఠాయి కావలెనని వచ్చితిని. దయచేసి మీరు మిఠాయి యిచ్చిన తీసుకొని పోయెదను. డబ్బులు లేవు ఇవ్వగలనని మహారాజ్ చెప్పిరి. మహారాజ్ పలికిన మాటలు వారిలో దయాగుణమును రేకెత్తించెను. వెంటనే ఒక యజమాని లోపలికి పోయి, కొంత మిఠాయి పొట్లము గట్టుకొని వచ్చి మహారాజ్

చేతికిచ్చి "మీరు దిక్కులేని బ్రాహ్మణుని కొరకై ఇది తీసుకొని పోవుచున్నారు. కనుక మీరు పైసలివ్వవలసిన పనిలేదు" అనెను. మహారాజ్ ఆ మిఠాయి తీసుకొనివచ్చి, చిన్న చిన్న ముక్కలు చేసి, ఒక్కొక్క ముక్క బల్వంతరావు నోటికందించి మెల్లగా తినిపించిరి. ఆ మిఠాయి కొంచెము కడుపులోనికి పోవగనే బల్వంతరావుకు కొద్దిగా ఓపిక వచ్చెను. తెల్లవారగనే మహారాజ్ టెలిగ్రామిచ్చి అతని కొడుకులను పిలిపించిరి. వారు వచ్చినంతనే బల్వంతరావు సామాను వారికి అప్పగించిరి. అదేరోజు బల్వంతరావ్ ఇహలోకమును విడిచి పెట్టెను. మహారాజ్ తమ యాత్రకై ముందుకు సాగిరి. ఇకమీదట యాత్రామార్గములో నెవ్వరిని తోడు తీసుకొని పోరాదని ఆయన తన మనస్సున నిశ్చయించిరి.

ఓం నమో శ్రీ దత్తాత్రేయాయ

శాంతి శాంతి శాంతిః.

పదునైదవ అధ్యాయము సంపూర్ణము.

(సశేషం)

**గమనిక**

చందాదారులు తమ సభ్యత్వాన్ని సకాలంలో పునరుద్ధరించుకోవాలి. తమ రచనలను, చందాను (మనీ ఆర్డరు ద్వారా కాని, బేంకు చెక్కు ద్వారా కాని) ఈ దిగువ అడ్రసులకు **విశ్వమానవ సమైక్యతా సంసత్** (Viswamanava Samaikyata Samsat) 'విశ్వమందిరం', 3వ లైను, కృష్ణనగర్, గుంటూరు – 522 006. వెబ్‌సైట్ : www.viswaguru.com లేక పి. రామగోపాలరావు (P. Ramagopala Rao), 3-5-1092/2, వెంకటేశ్వర కాలనీ, నారాయణగుడ, హైదరాబాదు – 500 029, Phone : 040-24755674. పంపవలెను. K.K. Gupta, Cell : 9848414585, kkguptaca@gmail.com ఇదే అడ్రసుకు 'విశ్వసూక్తము' అందని చందా దారులు తెలుపవలెను.

# విశ్వహృదయార్చన

(గత సంచిక తరువాయి)

ఒక జల ప్రవాహంతో కొట్టుకుపోయే రెండు దుంగలు అప్పుడప్పుడు దగ్గరకొచ్చి మరలవిడిపోతాయి. భార్యా భర్తల, తండ్రీ తనయల మధ్య ఉండే సంబంధం బాంధవ్యం కూడా ఇటువంటిదే. మీరందరు జీవితమనే ప్రవాహంలో కొట్టుకొనిపోతూ తాత్కాలికంగా చేరువవుతూ, మరల దూరమవుతారు. కానీ అందరి గమ్యం మాత్రం ఒక్కటే. మానవులు అప్పుడప్పుడు తరచి తరచి ఎవరికి వారు ప్రశ్నించుకోవాలి. ఈ విధంగా –"నేనెవరు" "నేను ఎక్కడి నుండి వచ్చాను?" అని. వచ్చేటప్పుడు ఒంటరిగా వచ్చావు. వెళ్ళేటప్పుడు ఒంటరిగా వెళ్తావు. జననమరణముల మధ్యనున్న కాలములోనే ఈ బంధాలు, బాంధవ్యాలు. ఆ బాంధవ్యములు దేహరీత్యా ఏర్పడినవి, శాశ్వతములు కావు. ఒక్కొక్కసారి ఈ సంసారములో జరుగు సంఘటనలు పరిశీలిస్తే ఎంత విచిత్రమైన నాటకమిది అని తెలుస్తుంది. వీరు నా వారు, వారు నీ వారు అన్న భ్రాంతి తొలగిపోతుంది.

మనము ఎవరు? ఎక్కడ నుండి వచ్చాము? మనమెవరో తెలుసుకున్నాము. 'మనము ఆత్మ'. ఆత్మ ఎక్కడ ఉంటుందో అక్కడి నుండి వచ్చాము. ఆత్మ అంటే భగవంతుడే. ఒక గ్రామస్తుడు తన గ్రామము నుండి మరొక గ్రామమునకు వెళ్ళాడు. కొంత కాలమైన తరువాత తన స్వగ్రామానికి వెళ్ళాలి అనుకున్నాడు. రైల్వే స్టేషనుకు వెళ్ళి " మా ఊరికి టిక్కట్టు ఇవ్వండి" అన్నాడు. టిక్కట్టు ఇచ్చేవాడు నవ్వి "మీ ఊరు పేరు చెప్పలేదు. ఏ ఊరు మీది?" అన్నాడు. ఈ గ్రామస్తుడు "నాకు తెలియదే!" అన్నాడు. మానవులందరు ఈ పరిస్థితుల్లోనే ఉన్నారు. ప్రతి వ్యక్తి (From Address) తాను వచ్చిన చిరునామా తాను వెళ్ళబోయే చిరునామా (To Address) గుర్తు పెట్టుకోవాలి" అన్నారు భగవాన్ సత్యసాయి.

ఈ భోగభాగ్యాలు, ఆస్తిపాస్తులు, బంధుజనం, మున్నగువన్నీ శాశ్వతమనుకుని అలజడి చెందుతూ జీవితం కొనసాగిస్తే చివరకు మిగిలేవన్నీ చిక్కులే. నిత్య జీవితంలో అధ్యాత్మ అన్న మాట ఒకటి మహాత్ములు మనకు సూచించారు.

ఈ భౌతిక స్థాయిని దాటాలంటున్నారు. మహాకవి ధూర్జటి భోగభాగ్యాలతో తులతూగి రాజాస్థానాల్లో గడపి “శ్రీ కాళహస్తీశ్వర శతకం”లో ఈశ్వరుడికి తన భోగమయ జీవితాన్ని తెల్పుతూ పశ్చాత్తాపం చెందుతూ తరించే మార్గం చెప్పమన అశ్రుసిక్త నయనాలతో వేడుకొన్న భావ సంపుటి నంతా ఆవిష్కరించాడు. నీవు మాత్రమే నన్ను రక్షించాలి నీవు మాత్రమే రక్షించగలవు ఈశ్వరా. నీకు మించిన దైవం లేదంటూ ఈశ్వరుణ్ణి వేడుకొంటూ ఆత్మ నివేదనం చేస్తాడు మచ్చునకు -

**ఆలంచున్ మేడగట్టి దానికి నపత్యశ్రేణి గల్పించి త**
**ద్బాలవ్రాతమునిచ్చి పుచ్చుకొను సంబంధంబు గావించి యా**
**మాలార్క తేజంబున బాంధవంబనేడు ప్రేమగొందఅంద్రిప్పగా**
**సీలన్సీలయమర్చినట్లొసగితో శ్రీ కాళహస్తీశ్వరా!** (కా।శ।36)

శ్రీ కాళహస్తీశ్వరా! ఈ లోకమున మానవులకు భార్య అనే పేరున నొక దానిని అంటగట్టి దాని ద్వారా సంతానము కలుగజేతువు. ఆ సంతానమును ఇచ్చుటయు, పుచ్చుకొనుటయు, నను కట్టుపాటు కల్పింతువు. ఈ కట్టుపాటుల మాలరికములో చుట్టరికమనెడు ప్రేమలో కొందఅను త్రిప్పుచుందువు. ఇది ఒక చీలతో మరియొక చీలను బిగించినట్లున్నది.

ఈ పద్యంలో చెప్పబడిన ఆలుబిడ్డల ప్రస్తావన మరి రెండు పద్యాలలో కూడా ప్రస్తావించబడింది. తనకైనా, లోకానికైనా ఆలు బిడ్డల బంధాన్ని తగిలించి, ఆ బంధంలో పెనుగులాడుూ ఉంటే చూస్తూ ఆనందిస్తాడు. అనాది మధ్యలయుడు. అది ఆయన లీల. ఆ లీలను అర్థం చేసుకొన్నవాడు ఆ ఆనందంలో పాలు పంచుకొని తన్మయత్వం చెందుతాడు. “సర్వేశ్వరేచ్ఛగా గుర్తించి బంధాల కతీతుడౌతాడు.

**ఆలుబిడ్డలు తల్లిదండ్రులు, ధనంబంచున్ మహాబంధనం**
**బేలా నా మెడగట్టి నాడవిక నిన్నేవేళ జంతింతుని**
**నిర్మూలంబైన మనంబులోన గడు దుర్మోహాబ్ధిలో గ్రుంకి ఈ**
**సీలామాలపుజింతనెట్లుడిపేదో శ్రీకాళహస్తీశ్వరా!** (కా।శ॥9)

కేవలం ఐహిక సుఖాలే పరమార్థంగా భావించక సంసారంలో ఉంటూ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ సమాజానికి సేవ చేయాలన్నదే ఈ గురుద్వయం మనందరకు ఇచ్చే సందేశము. అలజడికి గురికాకుండా ప్రశాంతంగా జీవిస్తూ గృహాన్ని, సంఘాన్ని ప్రశాంతి నిలయాలుగా మార్చుకుని దేశ ప్రగతికి ప్రపంచశాంతి - విశ్వకళ్యాణం కోసం తమ వంతుగా ప్రతివ్యక్తి కృషి చేయాలన్నదే వారి ఉవాచ.

**తనువు కరగినంత తల్లడిల్లగనేల?**
**పరువు పోవునంచు వాదనేల?**
**తనువు పరువు కరుగ తరుగునా ధర్మంబు?**
**శాంతి ప్రేమదాయి! సత్యసాయి!** (శాం॥ప్రే॥99)

తనువు శాశ్వతము కాదు. తనువు ఏనాటికైనా చాలించక తప్పదు. పుట్టిన ప్రతి వ్యక్తి గిట్టక తప్పదు. ఈ సత్యాన్ని తెలుసుకున్నప్పటికి కూడా ఎన్నేండ్లు గడచినా ఇంకా కొంతకాలం జీవిస్తే బావుంటుందన్న ఆశతో మానవుడు జీవితాల్ని గడుపుతూ ఉంటారు. జీవించినంతకాలం హరి పాదములాశ్రయించి ప్రశాంత చిత్తంతో మెలగుతూ, ఎవరి ధర్మాన్ని వారు ఆచరిస్తూ "మృత్యువున్నది" అన్న విషయం మరువక, ఈ దేహమే శాశ్వతమని భావించకుండా జీవించాలని, పరువును, తనువున్నంత కాలం కాపాడుకుంటూ ధర్మబద్ధంగా జీవించాలని బోధిస్తున్నారు బాబా. తామరాకుపై నీటి బొట్టువలె ఏదీ అంటించుకోకుండా సంసారంలో ఉంటూనే సాధన కొనసాగించాలని కూడా స్వామి చెప్తుంటారు.

తామరాకుపై నీటి బొట్టు ఎంత కొద్దికాలంలో అదృశ్యమయిపోతుందో ఉన్నంతకాలము ఎంత అస్థిరంగా ఉంటుందో, అంత అస్థిరమైనది, క్షణికమైనది మానవజీవితం. సుఖదుఃఖాలు, కష్టాలు, బాధలు, నష్టాలతో కూడికొని ఉంటుంది. మానవుని జీవితం ఎప్పుడు రాలిపోతుందో కూలిపోతుందో తెలియదు. జీవించినంత కాలం ఏదో ఒక బాధ చింత భయాందోళనలతో మానవుడు జీవితాన్ని గడపుతాడు అటువంటి జీవితాన్ని గురించి స్వామి ఇలా అన్నారు.

**"మలినపు కొంప రోగముల మ్రగ్గెడు సేవక గంప జాతసం**
**చలనం పొందు దుంప భవసాగరమీద లేని కంప అం**
**బులపొది లెమ్ము చూడుమనమెచ్చుదలంపంగ దేహమింకని**
**శ్చలమని నమ్మబోకు మనసా! హరిపాద ములాశ్రయించవే"**

ఈ విధంగా శరీరం యొక్క అశాశ్వతత్వాన్ని, ప్రపంచ రీతులను జీవితమును చక్కగా అవగాహన చేసుకొని జీవిస్తే మానవునకు శాంతి లభిస్తుంది. సామాన్య మానవులలో మరి భోగలాలసులలో, మహారాజులలో క్షణంలో పరివర్తన కలుగుటకు కారణము ఈ ఎరుకనే.

**"నళినీదళగతజలమతి తరళం తద్వత్ జీవితమతిశయచపలం**
**విద్ధివ్యాద్యభిమాన గ్రస్తం లోకం శోకహతంచసమస్తం"**

అన్నారు శంకరులు భజగోవిందంలో.

**తామరాకుపై తళతళలాడే నీటిబొట్టు వలె నిలకడ లేనిది**
**బ్రతుకభిమానపు తెగలు పుట్టురా దిగులుదుఃఖాల తెరవా లోకము.**

ఇటువంటి తనువు కరగిపోతుందని తల్లడిల్ల నవసరము లేదని శ్రీ విశ్వంజీ హెచ్చరించుచున్నారు. "దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి" అనునట్లు తనువు కరిగిపోకముందే చేయవలసిన కార్యములన్ని వయో పరిణామాన్నను సరించి చేయవలసిందే తప్ప ఎప్పుడో చేద్దామని గడిపేస్తే పోయిన కాలం తిరిగి రాదన్న "తనువు కరుగునంచు తల్లడిల్లగ నేల? అన్న పద్యంలో చెప్పబడింది.

ప్రతి వ్యక్తి ప్రయత్న పూర్వకముగా వివేక విచక్షణ ద్వారా ఏది సత్యము? ఏది అసత్యము? అని తెలుసుకొని సాధనల ద్వారా ఆత్మ జ్ఞానమును పొందవచ్చును. సిద్ధార్థుడనే యువరాజు బుద్ధ భగవానుడుగా స్వయం సాధన ద్వారా పరివర్తన చెందిన విషయం బాబా భజగోవింద శ్లోకం చెబుతూ వివరించినారు.

ధూర్జటి శ్రీకాళహస్తీశ్వర శతకంలో ఒకచోట ఈ విధంగా అంటాడు.

"దంతముల్ పడనప్పుడే తనువు యందారూఢి యున్నప్పుడే కాంతా సంఘము రోయనప్పుడే," జుట్టు నెరవక ముందే శరీరం రోగ భూయిష్ఠం కానప్పుడే, కాంతా సంఘం రోయనప్పుడే, అనగా యవ్వనంలో భార్యా పిల్లలతో గడుపుతూ కుటుంబం పట్ల తన ధర్మాన్ని నిర్వర్తిస్తూ తన పరువు ప్రతిష్ఠలకేవిధమయిన భంగం కలుగకుండా జీవితం గడపుతున్న దశలోనే సాధన సల్పుతూ ప్రగతిపథంలో పయనించడానికి తగిన కృషి చెయ్యవలెనని భావము. భగవత్ చింతన కూడా అప్పుడే చెయ్యాలి అని ధూర్జటి హెచ్చరించినాడు. స్వానుభవంతో ఆ మహాకవి చెప్పిన మాటలు ఇవి. అందుచేత అంతకంటే ముందుగానే మేల్కొని భోగభాగ్యాలకు బానిస కాకుండా జీవనయానం సాగించాలన్న భావం కూడా ఇక్కడ గోచరిస్తోంది.

**సకల జనులలోన సత్యనిత్యాత్మయై**
**సర్వవేళలందు సంచరించి**
**సర్వసిద్ధినొసగు సత్యసాయీశుండు**
**శాంతి ప్రేమదాయి! సత్యసాయి!** (శాం॥ప్రే॥ 107)

సత్య స్వరూపుడైన సత్యసాయీశ్వరుడు సర్వవేళల ప్రతి ఒక్కరి హృదయంలోను సంచరిస్తున్నాడట! తానే సత్యము తానే నిత్యము. శాశ్వతము. మిగిలినది నశ్వరమే. ఏది పుడుతుందో అది నశిస్తుంది.

**గురువే సత్యము, గురువే నిత్యము**
**గురువే జ్ఞానము - తెలియుమురా**
**గురువే ఆత్మ - గురు పరమాత్మ**
**గురువే దైవం - తెలియుమురా! ॥గురువే తల్లి॥**

అంటూ సద్గురువు సత్య స్వరూపుడని నిత్యుడు శాశ్వతుడు అని జ్ఞానప్రదాత అని అతనే దైవమని అనేకానేక మారులు వారి దివ్యోపన్యాసాలలో విశ్వంజీ వ్యక్తం చేశారు. సర్వము సిద్ధించునట్లు చేసేది సత్యసాయీశ్వరుడే. ఆత్మ సత్యము - శరీరము అసత్యము అశాశ్వతము. ఈ విషయాన్నే పైపద్యంలో చర్చించుకోవడం జరిగింది.

నిత్య సత్య శాశ్వతుండయిన పరమాత్మ సాయి, హృదయవాసి. మానవుడు అంతఃశౌచమును పాటించి, శుద్ధి గావించుకొని పవిత్రతను పెంచుకుంటే హృదయంలో పరమాత్మ వసిస్తాడు. ద్రౌపది అలనాడు వస్త్రాపహరణ సందర్భంలో తాను అవమానింపబడినప్పుడు “హృదయవాసా” అని పిలిస్తేనే పరమాత్మ ప్రత్యక్షమయినాడు. కరుణా రసప్రపూర్ణుడైన భగవాన్ తనను శరణు కోరిన వారి పిలుపు వినే తీరతాడు. తాను ప్రత్యక్షమయి అవమానం పాలగుచున్న ద్రౌపదిని కాపాడినాడు. అన్యాయం, అధర్మం, అవినీతి చోటు చేసుకున్న చోటుకు తాను వెళ్లి, రక్షణ గావిస్తాడు పరమాత్మ. ఆర్తితో భక్తిభావంతో శరణన్న వారికి కొంగు బంగారమై నిత్యం తాను సేవలు చేయడానికి, సహాయ పడడానికి వెనుకంజ వేయడు పరమాత్మ. అట్టి సత్యసాయి పరమాత్మ సర్వకాల సర్వవేళ సర్వావస్థల యందు నిత్య సత్య శాశ్వతుండైనవాడు, మానవాళిని కాపాడుట పరిపాటియే.

భగవంతుడు హృదయమనే దైవమందిరంలో నివసిస్తున్నాడన్న ఎఱుకతో ఉంటూ అప్రమత్తంగా మెలగవలసి ఉంటుంది.

“హృదయ కమల మందు ఎగిసి ఆ తేజం దివ్య కమలమందు దిరుగాడ సాగురా” అన్న దాంట్లో నున్న ఆ దివ్యకమలం సహస్రారమే. నాభి కమలం వద్ద ప్రారంభమై, హృదయ కమలం చేరుకొని అక్కడి నుండి దివ్యకమలం చేరుకునే ప్రస్థానమే యోగ ప్రస్థానం. యోగి అయినటువంటి వాడు అక్కడిదాకా, అంటే దివ్య కమలం వరకు వెళ్ళాలి. లేకపోతే ప్రయోజనం లేదు. ఈ యోగ రహస్యాన్ని లలితమైన పదాలలో ఇమిడ్చి విశ్వం.జీ మనకందజేశారు.

(సశేషం)

***(కీ.శే. వి. రత్నమోహిని రచించిన విశ్వ హృదయార్చన నుండి సేకరణ)***

# ఆత్మబంధువు

## విశ్వగురుచరితామృతం

(గత సంచిక తరువాయి)

మరునాడు సాయంత్రం అంతా భీమానది ఒడ్డుకు పోదామని బయల్దేరారు. ముందుగా గుళ్ళోకి పోయారు. శర్మగారు స్వామిని దర్శించి "నాన్నగారు చెప్పారని వచ్చాను. నా తప్పులేమైనా ఉంటే క్షమించు స్వామీ! అని నమస్కారం చేసి వచ్చారు. దగ్గరలో టీస్టాలు ముందు కూర్చున్న ఒక బ్రాహ్మణుడు శర్మగారిని చూచి "ఆకలేస్తున్నది. భోజనం పెట్టించు" అని అడిగాడు. తమ తండ్రిగారు ఆయన్ను ఆవేశించి అట్లా అడుగుతున్నారేమో? ననిపించింది శర్మగారికి. వెంటనే టీ స్టాల్ యజమానిని పిలిచి "ఈయనకు రేపు భోజనం పెట్టండి" అని ఆ బ్రాహ్మడి భోజనార్థం డబ్బులిచ్చారు.

ఇంతలో ఒకాయన ఆ టీస్టాల్‌లోకి వచ్చాడు. "మీరు తెలుగు వాళ్లా?" అని అడిగాడు. అవునన్నారు శర్మగారు.

ఆ మాటలు వినగానే వెదకబోయిన తీగె గాలికి తగిలినట్లైంది శర్మగారికి. ఆయన ఆ బ్రాహ్మణుడిని చూచి "పుష్కరాలు పెట్టాలని నేను వచ్చాను. మంత్రం చెప్పేవాళ్ళు దొరక్క ఇక్కడ ఆ పద్ధతి లేదంటే రేపు ఉదయం వెళ్ళిపోదామను కొంటున్నాం. భగవంతుడు పంపించినట్లు మీరు వచ్చారు. రేపు నాచేత సంగమంలో పుష్కరం పెట్టించండి" అని అర్థించారు. ఆ మరునాడు సంగమంలో ఆ బ్రాహ్మణుడు శర్మగారి చేత పుష్కరం పెట్టించాడు. స్థిమితంగా తృప్తిగా రెండుగంటలపాటు చక్కని వేదోచ్చారణతో ఆ బ్రాహ్మణుడు మంత్రం చెబుతూ పుష్కరం శర్మగారిచేత పెట్టించాడు.

'గంగ' వచ్చిందని విశ్వంభరుణ్ణీ, అమ్మనూ వెంటనే పిలిచించు అని ఆదేశించారు గురువుగారు. తక్షణం శర్మగారు మాస్టరుగారికి టెలిగ్రాం ఇచ్చారు. అది చూచుకొని, మాస్టరుగారు తమ తల్లిగారిని తీసుకొని గురుమహారాజ్ దర్శనం కోసం జడ్చర్ల చేరుకున్నారు. మాస్టరుగారిని చూడంగానే మహారాజ్

ముఖం ఆనందంతో ప్రఫుల్లమైంది. తమ పాదాల మీద వాలిన మాస్టరుగారిని లేవదీసి, ఆప్యాయంగా దగ్గరకి తీసుకొని, వాత్సల్య దృక్కులతో నిలువెల్లా అభిషేకించారు. మరునాడు "గంగాపూజ" చేయించారు. గంగాజలం పాత్రల్లో పోయించి, భక్తులందరికీ పంచి పెట్టారు ప్రసాదంగా. ఆ తర్వాత ఆయన దత్త మాలా మంత్రాన్నీ, దత్తాత్రేయ మానసిక పూజా విధానాన్ని శర్మగారికీ, మాస్టరుగారికీ ఉపదేశించారు. లోకకళ్యాణం కోసం, దుష్టశక్తుల నివారణ కోసం కొన్ని అస్త్రాలను కూడా వాళ్ళకు ప్రసాదించారు.

మంత్రోపదేశం పొందిన తర్వాత ఈ ఏడు సంవత్సరాల కాలంలో చేసిన సాధన గురించిన విషయాలు మాస్టరుగారిని అడిగి వారు తెలుసుకున్నారు. "ధ్యాన సమయంలో ఎట్టని కాంతిపుంజాలు కనిపిస్తున్నవి. ఏవో నాదాలు వినిపిస్తున్న"వని తాము పొందిన అనుభూతుల ఒక్కొక్కటే మాస్టరుగారు వివరిస్తుంటే, అర్ధనిమీలిత నేత్రాలతో తన్మయులై వింటూ, ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. మహారాజ్ జడ్చర్లలో ఉంటున్నప్పుడు రోజూ ఉదయం, సాయంత్రం మాస్టరుగారిని దత్తమందిరానికి తీసుకొని పోతుండేవారు. శర్మగారి కుమారులు మహారాజంటే కొత్త పోయి, మాలిమి ఎక్కువైంది.

గంగాపూజ చేయించిన తర్వాత దత్తమాలా మంత్రాన్ని ఉపదేశం చేసినప్పుడు శర్మగారు మహారాజ్‌కు రెండు ధోవతులూ, రెండు లాల్చీలు పాదపూజా సమయంలో సమర్పించారు. మూడోనాటికి చూస్తే అవి మహారాజ్ దగ్గర లేవు. దారిప్రక్కన కూచోని చలికి వణికిపోతున్న ఏ బిచ్చగాళ్ళకో అవి ఇచ్చేసి వచ్చారు. బిక్షగా తమకు వచ్చిన డబ్బును ప్రతిరోజు సాయంత్రం దత్తమందిరానికి పోయి, విగ్రహం ముందు కుప్పపోసేవారు. "ఇదేమిటి మహారాజ్, జోలెను ఖాళీ చేశా"రని ఎవరైనా అంటే, "నాజోలె అక్షయపాత్ర" అని నవ్వేవారు.

మరోసారి ఆయన మాస్టరుగారి కుటుంబాన్నీ, ఊళ్ళో ఉన్న భక్తబృందాన్నీ – జడ్చర్లకు ఇరవై కిలోమీటర్ల దూరంలో ఉన్న బుగ్గరామేశ్వరానికి – లారీలో తీసుకు వెళ్లారు. అక్కడ మాణిక్యప్రభువు గద్దె ఉంది. మాణిక్య

ప్రభువుల వారు తాము గద్దె నిర్మించిన ప్రతిచోట, దత్తాత్రేయ విగ్రహాన్ని దాని ముందు ప్రతిష్ఠించే వారు. అక్కడ దత్తాత్రేయుల విగ్రహం ఉందన్న విషయం ఎవ్వరికీ తెలీదు. ఆ గుడి ఒక గుట్టమీద ఉంది. ఆ గుట్ట ప్రక్కనే ఒక శివాలయం. ఒక పెద్ద బండరాయి దాన్నే శివలింగమని పూజిస్తుంటారు. ఆ ఆలయం ప్రక్కనే ఒక నీటి బుగ్గ ఉంది. అందువల్ల దానికి బుగ్గ రామేశ్వరమనే పేరు వచ్చింది. అక్కడికి మహారాజ్ అందరినీ తీసుకు వెళ్లారు. వంటలు చేయించారు. దత్తాత్రేయస్వామికి ఏకాదశ రుద్రాభిషేకం దగ్గర ఉండి చేయించారు. అభిషేకం పూర్తి అయిన తరువాత విగ్రహాన్ని గుడ్డతో శుభ్రంగా తుడిచి చూస్తే అది అపూర్వ తేజస్సుతో ప్రకాశిస్తున్నట్లు గోచరించింది. ఆ దత్త విగ్రహం చాలా విశిష్టమైంది. విలక్షణమైంది కూడా. ఆ విగ్రహానికి ఒక ముఖం. నాలుగు చేతులు. అట్లాంటి దత్తాత్రేయ విగ్రహం ఎక్కడోగాని మనకు కనిపించదు. ఆయనకు విష్ణుమూర్తికి మల్లె ఒకటే ముఖం. నాలుగు చేతులు. మూడు ముఖాలు, వాసుదేవానంద సరస్వతీ స్వామివారు ఏకముఖ దత్తాత్రేయులనే కొలిచేవారు. మనం మామూలుగా పూజిస్తున్న మూడు ముఖాలు ఆరు చేతులున్న విగ్రహం "అత్రివరుదులది" అంటూ –

దత్తాత్రేయులవారికి మూడు ముఖాలున్నట్లు శిల్పిగాని చిత్రకారుడుగాని రూపొందించటంలో ఉద్దేశ్యం ఆ స్వామి బ్రహ్మవిష్ణు శివాత్మకమైన పరబ్రహ్మ స్వరూపమని వెల్లడించడమే"నని వివరించారు. అభిషేక తంతు ముగిసి, అంతా భోజనాలు చేసి ఇహ బయలుదేరేముందు, మహారాజ్ అర్చకుణ్ణి పిలిచి కొంగు పట్టమని, తమ జోలెలో ఉన్న డబ్బు మొత్తం క్రుమ్మరించారు. మహారాజ్ అంత డబ్బు తన చేతికివ్వడం చూడంగానే పూజారి నివ్వెరపోయాడు. ఆయన కళ్ళకు మహారాజ్ ఎట్లా కనిపించాడో? ఏమిటో మరి? పట్టరాని ఆనందంతో వెక్కి వెక్కి ఏడుస్తూ మహారాజ్ కాళ్ళపై పడ్డాడు. మహారాజ్ ఆయన్ను లేవదీసి "దత్తుణ్ణి నమ్ముకున్న వాడికెప్పటికీ లోటుండదు.

మహారాజ్ ఉదయం తమ అనుష్ఠానం పూర్తిచేసుకొని, పూజ చేసి అందరికీ తీర్థ ప్రసాదాలిచ్చిన తర్వాత ఆ పూజాపీఠం ముందు కూర్చున్న మహారాజ్‌ను ఫోటో తీశారు. ఆ రోజు సాయంత్రం ఆయన్ను ఫోటో స్టూడియోకు

తీసుకుపోయి, చొక్కా జోలెతో ఉండగా మరో ఫోటో తీయించారు. మొదటి ఫోటో ఇప్పుడు శర్మగారి ఇంట్లోను, రెండవది విశ్వమందిరం పూజాగృహంలోను ఉన్నది.

అప్పుడు మాస్టరుగారు దాదాపు నెలరోజులు పైగా జడ్చర్లలోనే ఉన్నారు. ఆ సమయంలో ఒకరోజు మహారాజ్ దగ్గర మాస్టరుగారి వివాహ ప్రస్తావన వచ్చింది. అంతకు పూర్వం చాలా కాలం నుంచి మాస్టరుగారి వివాహ విషయం, వారి కుటుంబంలో ఒక సమస్యగా పరిణమించింది. "బుద్ధిమంతుడు, చదువుకొన్నవాడు, అందగాడు పైగా హైస్కూల్లో టీచరుగా ఉంటూ అంతో ఇంతో సంపాదిస్తున్నాడు. గౌరవనీయమైన కుటుంబం" అని ఆడపిల్లల తండ్రులు తమ పిల్లల నిస్తామని ఎంతో ఆశతో వచ్చేవాళ్ళు. వచ్చిన సంబంధాలన్నీ తిరిగి పోతుంటే తల్లిగారికి బాధ వేసేది. "మహారాజ్ చెబితేనన్నా విని పెళ్లి చేసుకొంటాడేమో?" నన్న ఆశతో జడ్చర్లలో – మహారాజ్ ముందు – ఆమె ఆ ప్రస్తావన తెచ్చింది. "మీరు చెబితే వాడు తప్పకుండా వింటాడు మహారాజ్! మీరెట్లాగైనా వాణ్ణి పెళ్ళి చేసుకోమని చెప్పండి" అని ప్రాధేయ పడింది. అప్పుడు మహారాజ్ దగ్గర దత్తమందిరం పూజారి అంబదాసుగారు ఆయన భార్య శ్రీమతి శకుంతలమ్మ, శ్రీమతి సుశీలమ్మ ఇంకా కొంతమంది భక్తులున్నారు.

"అమ్మ మనసు కష్ట పెట్టటం మంచిది కాదు. వివాహం పురుషుణ్ణి పూర్ణ పురుషుడిగా మారుస్తుంది. అన్ని ఆశ్రమాల్లోకి గృహస్థాశ్రమం విశిష్టమైంది. నామాట విని పెళ్ళి చేసుకో!" అని సలహా ఇచ్చారు. "వివాహమన్నది అంత ముఖ్యమైంది అయినట్లైతే మరి మీరెందుకు చేసుకోలేదు?" అని ఎదురు ప్రశ్న వేశారు మహారాజ్ గారిని. ఆయన అట్లా అడుగుతారని ఎవరూ అనుకోలేదు. ఆ నిర్భీతిని, ఆ గుండెనిబ్బరాన్ని, ఆ సూటితనాన్ని, ఆ నిష్కల్మషమైన పసిపిల్లవాడి మనస్తత్వాన్ని చూచి అంతా ఆశ్చర్య పోయారు. మహారాజ్ "మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల కంటే వేరు దైవం లేదు. వాళ్ళను బాధపెడితే భగవంతుడు హర్షించడు. తల్లిదండ్రుల అంగీకారాన్ని తీసుకొని పెళ్ళి మానుకోవచ్చు. కుటుంబాన్ని వదిలిపెట్టవచ్చు. సన్యాసాన్ని స్వీకరించవచ్చు. అంత బరువు మొయ్యగలననే గుండె ధైర్యం ఉంటే దత్తాత్రేయుడిలా బ్రహ్మచారిగానే జీవితం

గడపవచ్చు. నీవూ మీ అమ్మగారి ఆశీస్సులు తీసుకో, అప్పుడేదోషం ఉండదు" అన్నారు.

"వివాహం వద్దంటే ఎట్లా బాబా? పెళ్ళి చేసుకో బాబా! అమ్మ సంతోషిస్తుంది" సుశీలమ్మగారు బ్రతిమలాట్టం మొదలు పెట్టింది మాస్టరుగారిని. "ఇంతమందిలో నన్ను నిలబెట్టి పెళ్ళి చేసుకోమని బలవంతం చేస్తున్నారు. సరే! మీ నాల్గవ అమ్మాయిని "విజ్జు" నిస్తారా? చేసుకుంటాను" అన్నారు గంభీరంగా. "అదేమిటి బాబా! విజ్జూకి పెళ్ళి నిశ్చయమైన విషయం, ముహూర్తాలు పెట్టుకోబోతున్న విషయం నీకు తెలిసిందేగా! ఈ పరిస్థితుల్లో ఎట్లా?" అంది. ఆమె పడుతున్న ఆందోళన మాస్టరు గారు గమనించి "పోనీ మీ చివరి అమ్మాయి రమనివ్వండి. చేసుకుంటా" నన్నారు. ఆ సమయంలో ఆమెకు బుద్ధిపుట్టి "సరే" నంటే ఆ అమ్మాయిని మాస్టరు గారు వివాహం చేసుకొని ఉండేవారేమో! "అదేమిటి బాబా? రమ చాలా చిన్నపిల్ల. మీ ఇద్దరి మధ్యా ఎంతో తేడా ఉంది – వయస్సులో. మా రెండో అమ్మాయి 'మీరా'ను చేసుకో!" అంది. ఆ అమ్మాయికి అప్పటికింకా పెళ్ళి కాలేదు.

"నేను చేసుకుంటానన్న వాళ్ళను మీరివ్వనన్నప్పుడు, మీరిస్తానన్నవాళ్ళను నేను మాత్రం ఎందుకు చేసుకొంటాను? నా కసలు పెళ్ళి చేసుకోవాలనే లేదు. భగవంతుని సంకల్ప మేమిటో మీకు తెలియజేయటానికే ఇట్లా అన్నాను. తాము పెట్టిన పరీక్షలో, తామనుకొన్నట్లుగానే మాస్టరుగారు నెగ్గినందుకు మహారాజ్‌కు చాలా సంతోషం వేసింది. మాస్టరుగారి వైపు సగర్వంగా చూచారు. "ఇష్టం లేనప్పుడు ఎవ్వరూ బలవంతం చేయకండి! విశ్వ శ్రేయస్సు కోసం భవిష్యత్తులో పాటుబడవలసి ఉంది విశ్వం" అని గంభీరంగా పలికి మందహాసం చేశారు మహారాజ్. మహరాజ్ రాకకై నిరీక్షిస్తూ, విశ్వయోగిగా పరిణామం చెందిన మాస్టరుగారిలో ఆ మహారాజ్‌ను సందర్శిస్తూ ఈనాడు శర్మగారు తృప్తి పడుతున్నారు.

మహారాజ్ జడ్చర్లలో ఉంటూ ఉండగా ఒకసారి హోలీ పండుగ వచ్చింది. ఆ సమయంలో మాస్టరుగారు కూడా మహారాజ్ దగ్గరే ఉన్నారు. మందిరం భక్తులతో కిటకిటలాడిపోతున్నది. దత్తాత్రేయస్వామికి ఎదురుగా

జోలెను వొళ్ళో పెట్టుకొని మహారాజ్ కూర్చున్నారు. ఒక్కొక్క భక్తుడి ప్రవర్తన విమర్శిస్తూ పూనకం వచ్చిన వారిలా ఊగిపోతూ, ఆవేశంతో మాట్లాడుట, మొదలు పెట్టారు. ఆయన ఒక్కొక్కరి జీవితంలో దాక్కున్న రహస్యాలను బైట పెడుతూ, వాస్తవ విషయాలను పూస గుచ్చినట్లు వివరిస్తుంటే గజగజలాడి పోయారు. విద్యాసాగర శర్మగారి కుటుంబాన్ని గురించి ప్రేమగా మాట్లాడుతూ, ఆ కుటుంబం యావత్తూ (విద్యాసాగర శర్మగారి కుటుంబం) గురు కటాక్షానికి పాత్రమైందని చెప్పడానికి చాలా సంఘటనలు జరిగాయి. ఒకసారి ఆయన జడ్చర్ల వచ్చారు. విద్యాసాగరశర్మగారికి శ్రీధరస్వామి మహారాజ్ ఫోటో నిచ్చి, "ఈయన్ను నువ్వు చూడకపోయినా ఈయనకు నువ్వన్నా, మీ కుటుంబమన్నా ఎంతో ఇష్టం. ఇక్కడికి బయలుదేరి వచ్చేంత వరకూ ఈయన ఊరుకోలేదు. కర్ర తీసుకొని వెంటబడ్డారు" అని నవ్వి, జరిగిన కధ యావత్తూ చెప్పారు.

మరోసారి "వచ్చిన జీతం వచ్చినట్లు ఖర్చై పోతున్నది మహారాజ్! డబ్బుకు ఇబ్బందిగా ఉం"దని కమలమ్మగారు చెబితే, ఆయన నవ్వి "డబ్బు కర్మ స్వరూపం. దాన్ని కోరుకోరాదు. దత్తుడిని నమ్మిన వాళ్ళకు ఏమీ లోటు ఉండదు. అప్పుడప్పుడూ కొన్ని పరీక్షలకు తట్టుకొని నిలవాలి!" అని హితం చెప్పారు. గురుకటాక్షం పరిపూర్ణంగా పొందిన కుటుంబ మని చెప్పి, మాస్టరు గారిని చేత్తో చూపిస్తూ, "ఈ విశ్వంభరుడు కారణ జన్ముడు. భవిష్యత్తులో విశ్వమానవ కళ్యాణం ఇతనివల్ల జరుగుతుంది. ఇది మామూలు మణిగాదు. అనర్ఘమణి" అన్నారు.

(సశేషం)

**(కీ॥శే॥ కె.నరసింహ, ఐ.పి.ఎస్. రిటైర్డ్ గారు సంకలనం చేసిన 'ఆత్మబంధువు' నుండి సేకరణ)**

# గాయత్రీ మంత్రము

## (సూర్యగాయత్రి) వేదగాయత్రి, సర్వదేవి స్వరూపిణి

**డా॥ జె.బి. వెంకటరావు**

(గత సంచిక తరువాయి)

**అమృతత్వము :-** శరీరములో ప్రాణము శాశ్వతముగా నిలుపుకొను స్థితి మరణము లేని స్థితి.

గుర్తుంచుకోండి! జనన మరణములు శరీరమునకు మాత్రమే ఆత్మశరీరంలో ఉన్నప్పటికీ ఆత్మకు చావు పుట్టుకలు లేవు. ఆ విధంగా ఆత్మను తెలుసుకోగలగటమే "అమృతత్వము".

## సాయిగాయత్రీ మంత్రము

**ఓం సాయీశ్వరాయ విద్మహే**
**సత్యదేవాయ ధీమహి**
**తన్నః సర్వ ప్రచోదయాత్ ॥**

**ఓం –** పరబ్రహ్మ

**సాయి –** 'స' అనగా పరమాత్మ. ఈశ్వరుడు. 'ఆ' వ్యక్తమును తెలియ చేస్తుంది. 'ఈ' అనగా అవ్యక్తము. సా+ఆ+ఈ సాయీ.

అనగా ఈశ్వరుడు పరమాత్మ. ఆ విధంగా సాయి లోని మూడు అక్షరములు పరమాత్మను సూచిస్తాయి.

**విద్మహే :** తపస్సు వలన సాధకునికి ఎరుక కలుగుతుందని సూచిస్తుంది. సత్యదేవాయ అనగా సత్యమే దైవము.

**ధీమహి :** అట్టి దైవమునందు ధ్యానము చేయుటను సూచిస్తుంది.

**తన్నః ప్రచోదయాత్ :** మనలోని ఇరవై నాలుగు తత్వములను ప్రేరేపించ వలసిందిగా, ప్రచోదనము చేయవలసిందిగా ప్రార్ధన చేయుట.

ఆ విధంగా సాయి గాయత్రీ కూడా అత్యంత శక్తివంతమైనది. జీవుడిని ఆధ్యాత్మికంగా దైవంతో సాయుజ్యమును కలిగిస్తుంది. **జ్ఞానమార్గం** ద్వారా మాత్రమే ఆధ్యాత్మికంగా దివ్యజీవనాన్ని గడపటం సాధ్యమవుతుంది. అంతః కరణమును దైవమునకు సర్వస్య శరణాగతి చెయ్యాలి. ఈ పరివర్తన ఒక రహస్యంగానే మిగులుతుంది. దైవం జ్ఞానరూపంలో అత్యంత గూఢమైన బుద్ధి వికాసమును, ఆధ్యాత్మిక ఉన్నతిని కలిగిస్తుంది.

**(సాయి సాయుజ్యము : శ్రీ ఎ.వి. క్రిష్ణమూర్తి,** 91,92,93,94 పేజీలు నుండి గ్రహించినది).

## మంత్ర ధ్యానము

"ఓం" ద్వారా గాయత్రీ మంత్ర విశ్లేషణ.

| **అకారము** | **ఉకారము** | **ఓంకారము** |
|---|---|---|
| అకారము | ఉకారము | మకారము |
| శరీరము | మనసు | ఆత్మ |
| భూ | భువః | సువః |
| స్థూల శరీరము | సూక్ష్మ శరీరము | కారణ శరీరము |
| జాగ్రదవస్థ | స్వప్నావస్థ | సుషుప్తి |
| పొగడుట | ధ్యానము చేయుట | ప్రార్థన |
| పదార్థము సృష్టించుట | ప్రకంపనలు | ప్రకాశము (ఆత్మ) |
| భూర్ | భువః | సువః |
| **భూలోకము** | **ప్రాణశక్తి** | **ప్రాణశక్తి చైతన్యము** |
| గాయత్రి | సావిత్రి | సరస్వతి |
| ఉదయము | మధ్యాహ్నము | సాయంత్రము |
| బ్రాహ్మీ స్వరూపిణి | రుద్ర స్వరూపిణి | విష్ణు స్వరూపిణి |

| | | |
|---|---|---|
| తక్కువ శక్తి మంత్రము | ఎక్కువ శక్తి మంత్రము | ఆధ్యాత్మిక అనుభూతికి త్రోవచూపినది |
| తమోగుణము | రజోగుణము | సత్వగుణము |
| భౌతిక ప్రపంచము | మధ్యలోకము | స్వర్గము |
| బుద్ధి | చిత్తము | అహంకారము<br>ప్రజ్ఞానము |
| **స్థాయిలు**<br>**శ్రవణము** | **మననము** | **ధ్యానము (పరివర్తన)** |
| శరీర ఆరోగ్యమునకు చెందినది | జీవిత కాలమునకు చెందినది | ఆత్మకు చెందినది |
| గతము | వర్తమానము | భవిష్యత్తు |

బాబావారు అంటారు గతము మృత్యువు వంటిది. వర్తమానము ఒక్కటే జీవించదగినది. భవిష్యత్తు అనిశ్చితమైనది.

"గాయత్రీ సర్వవ్యాపిని. సర్వత్రా వ్యాపించి ఉంటుంది. సర్వ సామర్థ్యము కలది. సర్వజ్ఞత కలది" – అంటారు బాబావారు.

(సమాప్తం)

## 'చందాదారులకు గమనిక'

**టెలిఫోను/మొబైలు ఫోను సౌకర్యం ఉన్న చందాదారులు వాటి నెంబర్లను శ్రీ కె.కె.గుప్త (9848414585) గారికి ఫోను చేసి తెలియ పరచవలసింది. లేఖ ద్వారా పి. రామగోపాలరావు, 3-5-1092/2, వెంకటేశ్వర కాలనీ, నారాయణగూడ, హైదరాబాదుకు పంపవలసింది. విశ్వసూక్తము సంచిక ఒకటి కన్న ఎక్కువ అందుతున్నట్లైతే ఆ విషయాన్ని శ్రీ కె.కె. గుప్తా గారికి తెలియ జేయవలసింది.**

# దండకం

శ్రీ విశ్వ యోగిం దత్తావతారం సదా పూజనీయం తేజ స్వరూపం దివ్య
సందేశ ప్రదాతం లోక కల్యాణ నిష్టావరిష్టం భజే బ్రహ్మతేజం ప్రకీర్తి ప్రదాయం
భజే హం పవిత్రం భజే ఆర్తజనమిత్రం కామితార్థ ప్రదాతం సర్వపీడా కష్టనివారక
తారక మంత్ర ఉపదేశ సద్గురుం ప్రభూ నీ ఆనతింకోరి
నీ ఆశీస్సులంది నీ మీద నేదండకంబొక్కటింజేయే సంకల్పిచినాడ
నాపై దయజూపి యోగ్యమై వినయమైనట్టి దోసముల్ లేక
భక్తిగ శ్రద్ధగ సంతృప్తిగ నుండురీతి ఈదండకంబు వెలికిరానీయవాస్వామీ

భరత వర్షంబునన్ భరత ఖండంబున శ్రీశైల ఈశాన్య ప్రదేశంబున కృష్ణా
గోదావరి మధ్య ప్రదేశంబన గుంటూరు పట్టణంబున
మానవాకార రూపుండవైపుట్టి
చిరుత ప్రాయంబునాడే సర్వ శాస్త్రవిద్యలందెలిసి గురుశుశ్రూషలంజేసి
దీర్ఘ కాల తపమాచరించి దత్తాత్రేయదైవ కృపన్బడసి లోక కళ్యాణార్థమై సిద్ధమై
కంకణ ధారివైయున్న నీసంకల్పంబెరింగి నీలీలలన్గని నీ చెంతకున్జేరి నిను
కొలచుభక్తాళికిన్ యధోక్త ఉపదేశముల్ జేసి వారి దుఖముల్బాపుచు అభీష్టముల్
నెరవేర్చుచున్నావు ప్రభూ నీ అవతారకారణంబెల్ల మానవాళికిన్ సర్వ మానవ
సమైక్యతా సాధనకు వసుధైక కుటుంబ స్థాపనకని తెలియంగచెప్పుచున్నాడవో
దేవతామూర్తీ నీ ఖ్యాతిన్విని నీదరికిచేరగ వచ్చినారు ఎందరో పిన్నలు పెద్దలు
వృద్ధులు విద్యార్థులు వైద్యులు పండితులు పామరులు న్యాయవాదులు
నేతలు శాస్త్రజ్ఞులు గాయకులు సంఘ సేవకులు దేశ విదేశవాసులందరకు
తగురీతి ఉపదేశములజేసి మార్గదర్శంజేయుచున్నావు స్వామి
పెక్కు జనసేవానుష్టానముల్ వైద్య సదుపాయముల్ సమకూర్చుచున్నావు
భగవన్ మీకిదే మా వందనములంటున్నాము మహానుభావా
నమస్తే నమస్తే నమస్తే ఓం శ్రీసాయిరాం గురుదేవదత్త
నమస్తే నమస్తే నమస్తే ప్రజ్ఞాన చిత్తా
నమస్తే నమస్తే నమస్తే సుజ్ఞాన ప్రదాతా
నమస్తే నమస్తే నమస్తే లోక కళ్యాణ కాంక్షా
నమస్తే నమస్తే నమస్తే యోగి మహారాజ కృపాళో
నమస్తే నమస్తే శ్రీసాయిరాం గురుదేవదత్తా
నమస్తే నమస్తే నమస్తేనమః

**– గూడూరు మల్లికార్జునుడు**

## వార్తలు విశేషాలు

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని విశ్వగురు పీఠాధిపతి విశ్వయోగి విశ్వంజీ అన్నారు. విశ్వంజీ జన్మదిన వేడుకల్లో భాగంగా సోమవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం ఆరు గంటల నుంచి అష్టయామ పూజలు ప్రారంభించారు. మధ్యాహ్నం గణపతి సుదర్శణ హోమాలు, వారాహి, భగళాముఖీ వటుక భైరవ, ప్రత్యంగిర, రాజశ్యామల హోమాలు, పన్నెండు హవన కుండలములలో దుర్గా సప్తశతి చండీ, రుద్ర, సూర్య, నవగ్రహ హోమాలను నిర్వహించారు. సాయంత్రం కమలాలయ దుర్గామంత్ర సంపుటిత శ్రీసూక్తవిధాన లలితా సహస్రనామ కుంకుమార్చనలు జరిపారు. రాత్రి శత చండీపూర్వక శ్రీ మహారుద్ర యోగ మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వంజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలన్నారు. విశ్వశాంతి కోసం మేధావులంతా ఒకే తాటిపైకి రావలసిన ఆవశ్యకత ఉందని తెలిపారు.

# నేత్రపర్వంగా సహస్ర జ్యోతిర్లింగార్చన

## విశ్వనగర్‌లో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ

విశ్వనగర్‌లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిస్తోంది. విశ్వగురు పీఠాధిపతి విశ్వయోగి విశ్వంజీ జన్మదిన వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా శనివారం ఏకాదశిని పురస్కరించుకుని సాయంత్రం ఆరు గంటలుక సహస్ర జ్యోతిర్లింగార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యోపాసకులు ఆచార్య కూనపులి సుబ్రహ్మణ్యశర్మ నేతృత్వంలో వేదపండితుల వేదమంత్రోచ్ఛరణల నడుమ విశ్వంజీ సమక్షంలో భక్తులు, మహిళలు దీపాలను భక్తి శ్రద్ధలతో వెలిగించారు. శివలింగాకారంలో వెలిగించిన దీప కాంతుల్లో శివనామస్మరణ మార్మోగింది. విశ్వంజీ ప్రత్యేక పూజలు చేసి, హారతులిచ్చారు. తదనంతరం విశ్వనగర్‌లోని ఆడిటోరియంలో విశ్వగురుచరిత్ర, అనురాగలహరి పుస్తకాలను విశ్వయోగి విశ్వంజీ ఆవిష్కరించారు. గుంటూరుకు చెందిన కళ్యాణ్‌రాం విజయ రచించిన డివైన్ గ్లోరి, వై శ్రీనివాసయాదవ్ విశ్వసంస్తుతి, కౌటురి గాయత్రి వారి అమృతోత్సవం భక్తిగీతాల సీడీలను విశ్వంజీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వగురు

పీఠాధిపతి మాట్లాడుతూ పంచభూతాలను కాపాడు కోవాలని సూచించారు.

# పృథ్విని కాపాడుకుందాం

పృథ్విని కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపైనా ఉందని విశ్వగురు పీఠాధిపతి విశ్వయోగి విశ్వంజీ అన్నారు. విశ్వంజీ జన్మదిన వేడుకల్లో భాగంగా మండల పరిధిలోని చినకొండ్రుపాడు విశ్వనగర్‌లో విశ్వశాంతి కోసం శ్రీ ద్వాదశ కుండాత్మక శతచండీపూర్వక శ్రీ మహారుద్రయాగం వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య శుక్రవారం జరిగిన యాగంలో విశ్వంజీ పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు యాగాలు చేశారు. తొలుత ఆశ్రమంలోని యాగశాలలో గణపతిపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, మండపారాధన, పవమానసూక్త పారాయణ, దుర్గా, సప్తశతి పారాయణ, రుద్రైకాదశనీ నవగ్రహజపాలు, కుంకుమార్చనలు జరిపారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భగా విశ్వంజీ మాట్లాడుతూ ప్రపంచం సుఖశాంతులతో పరిఢవిల్లాలంటే భూమాత ప్రశాంతంగా ఉండాలన్నారు. భూమాతను రక్షించుకోవడమనేది మన చేతుల్లోనే ఉందని వివరించారు.

# అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుదాం

విశ్వనగర్‌ను అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుదామని విశ్వగురు పీఠాధిపతి విశ్వయోగి విశ్వంజీ అన్నారు. విశ్వయోగి విశ్వంజీ జన్మదిన వేడుకల్లో భాగంగా చివరిరోజైన మంగళవారం ఆయుష్య హోమం, ధన్వంతరీ హోమం, మృత్యుంజయ హోమం, పూర్ణాహుతి, విశ్వదత్త వ్రతములు, స్వామి వారికి అవభృథస్నానాలను ఘనంగా నిర్వహించారు. భక్తజనుల సమక్షంలో విశ్వంజీ 75వ జన్మదిన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా విశ్వంజీ మాట్లాడుతూ విశ్వసమైక్యత కోసం ప్రతి ఒక్కరం కలిసి అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. మార్చి ఐదును విశ్వసమైక్యతా శాంతి దినంగా జరుపు కుందామని పిలుపునిచ్చారు. తదనంతరం విమ్స్ మాతా శిశు సంరక్షణ వైద్యశాల వార్షికోత్సవం నిర్వహించారు. విశ్వనగర్‌లో శాసనసభ ఉపాధ్యాక్షుడు మండలి బుద్ధ ప్రసాద్ పర్యటించారు. స్వామిజీతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమంలో ఏసీబీ జాయింట్ డైరెక్టర్ జె. భాస్కరరావు, లీగల్ అడ్వైజర్ రమణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వంజీ మహరాజ్ 75వ జన్మదినోత్సవ వేడుకలుగా హోమములు, యజ్ఞము, సాంస్కృతిక కార్యక్రమములు

**- జె.లక్ష్మణరావు**

శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ మహరాజ్ వారి 75వ జన్మదినోత్సవ సందర్భంగా అమృతోత్సవముగా 12 రోజులు ఫిబ్రవరి 22 నుండి మార్చి 5 వరకు విశ్వనగరు (చినకొండ్రుపాడు) లో జరిగిన వేడుకలు వందలాది భక్తులకు, అమెరికా మరియు ఇతరదేశాల నుండి విచ్చేసిన 75 కుటుంబములవారికి అత్యంత ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించాయి. ఈ సమయంలోనే మార్చి3వ తేదినాడు ఉచిత వైద్యశిబిరం నిర్వహించబడింది. మార్చి 4 నాడు శివరాత్రి పండుగ ఉపవాసము వున్న అనేకమంది భక్తులతో జరుపబడింది.

రమణీయంగా అలంకరించబడిన విశాల ప్రాంగణంలో స్వామి నివాసము అయిన విశ్వగురు పీఠము, యజ్ఞశాల, హోమకుండముల గురించి ప్రత్యేకముగా ఏర్పాటు చేయబడిన పర్ణశాల, చిన్న,పెద్ద ఆలయాలు, విశ్వశాంతి, సమైక్యత స్థూపము, భవన సముదాయము అన్ని పండుగ శోభను సంతరించుకున్నాయి.

జన్మదినోత్సవ కార్యక్రమము కల్పవృక్ష వరసిద్ధి వినాయకుడి 108 కలశాభిషేక పూజతో ప్రారంభమై విశ్వశాంతి, సమైక్యతా దినముగా పరిగణించ బడిన మార్చి 5 న స్వామియొక్క ఉత్సాహభరితమైన జన్మదిన సందేశముతో ముగిసింది.

స్వామి తను 1944 వ సంవత్సరం, మార్చి 5 నాడు జన్మించానని, భగవంతుడు తన శరీరమును సమాజ సేవ చేయడానికి ఒక ప్రణాళికతో సృష్టించాడని చెప్పారు. మానవ శరీరం 70వేల నాడులతో కూడి వుంది. దానిలో మహత్తరమైన శక్తి నిబిడీకృతమై ఉంది. ప్రతి ఒక్కరు తమను తాము శక్తివంతం చేసుకోవాలి, బలమును, శక్తిని పొంది మానవాళికి ప్రపంచానికి సేవ చేయాలి. అది భగవంతుడి యొక్క ఉద్దేశము, ప్రణాళిక. శక్తివంతుడయిన వాడే ఇతరులను శక్తివంతం చేయగలడు.

మానవులలో సమైక్యత గురించి ఉద్బోధిస్తూ 'ఐక్యతయే మన బలం, మానవత్వమే మన జీవితం' అనిఅన్నారు. ప్రపంచంలో శాంతి కొరకు పాటుపడే శక్తికేంద్రంగా భారతదేశమును రూపు దిద్దాలనే ఆకాంక్షవారిది. భారతదేశం శక్తివంతమైన దేశంగా తయారై ప్రపంచానికి నిర్దేశనం చేస్తుందని ఆయన ధృడవిశ్వాసం. 'ఇది నేను గత రెండు దశాబ్దాలుగా చెప్తున్నాను, అది ఇప్పుడు నిజమవుతోంది. ప్రపంచ దేశాల మధ్య శాంతి యొక్క ఆవశ్యకత చాలా ఉంది. మానవులు మధ్య ప్రేమ, ఐక్యత ఉంటే ఆ శాంతిని సాధించవచ్చు. అన్ని దేశాలను కలుపుకోవడానికి ప్రయత్నాలు మొదలయ్యాయి. విశ్వ సమైక్యత సాధ్యమే, అది భారతదేశంయొక్క కృషి వలననే యదార్థమవుతుంది' అని సెలవిచ్చారు.

పృథ్వీమాతకు తీవ్రమైన ప్రమాదం ఏర్పడబోతోందని హెచ్చరిక చేసారు. ప్రతి ఒక్కరు భూమిని పరిరక్షించుకోవాలి. ప్రకృతి అలజడి పాలవుతున్నది, వాతావరణం కలుషితమవుతున్నది. మానవుడు పంచ భూతాలు -భూమి, నీరు, అగ్ని, గాలి, ఆకాశం వీటిని కలుషితం చేస్తున్నాడు. వాటిని ప్రతి ఒక్కరు సంరక్షించాలి. ప్రకృతిని సంరక్షించడానికి, ఉద్ధరించడానికి భగవంతుడు మానవుడిని భూమి మీదకు పంపుతున్నాడు. ప్రకృతి విజృంభిస్తే మానవాళిని ఎవరు రక్షించలేరు. 'మేలుకో, జాగృతం అవ్వు, సమైక్యమవ్వు పృథ్వీమాతను కాపాడడానికి' అని ప్రకటించారు.

75 వసంతాలు పూర్తి చేసుకుని 76 వ సంవత్సరంలో అడుగు పెట్టున్నానని స్వామి చెప్పారు. ప్రపంచ శాంతి సాధన కొరకు తన శక్తినంతటిని వినియోగించి కృషి చేస్తుంటానని ప్రతిజ్ఞ చేసారు. ఈ శక్తి అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు అదే ఉత్సాహంతో ఉంటుంది. మానవులు అందరు ఒక కుటుంబానికి చెందినవారు. మానవత్వం మన లక్ష్యం, ప్రేమ మన జీవన విధానం. మన మందరం ప్రపంచ శాంతి మన ధ్యేయంగా పరిగణించాలి. ప్రేమను పంచి, శాంతి, ప్రేమ, ఐక్యతలనే కిరణాలతో ప్రపంచం వెలుగొందేలా కృషి చేయాలి' అని ఉద్ఘాటించి తమ సందేశానికి ముగింపు పలికారు.

ప్రపంచ శాంతి కొరకు ప్రతి రోజు ఉదయం 8-30 గం॥కు మొదలు

పెట్టి రాత్రి 8-00 గం॥కు ముగించినటువంటి పూజాది కార్యక్రమాలు ప్రధానంగా గణపతిపూజ, పుణ్యాహవచనము, రక్షాబంధనం, దీక్షాధారణ, అంకురార్పణ, మండపారాధన, సూర్యనమస్కారములు, పవమానసూక్త పారాయణ, దుర్గా సప్తశతి (చండీ) పారాయణలు, రుద్రైకాదశినీ నవగ్రహ జపాలు, మహావిద్య పారాయణలు, ఆవాహిత హోమములు, కుంకుమ అర్చనలు, నీరాజన మంత్రపుష్పములు, తీర్థప్రసాద వితరణ, సాంస్కృతిక కార్యక్రమములు, విశిష్ట వ్యక్తులకు సన్మానములు.

యజ్ఞశాలలో వేదపండితులు శివ పార్వతులకు సంబంధించిన పూజా కార్యక్రమం అఖండ హోమాగ్నితో ఉదయం నుండి సాయంత్రం వరకు జరుపుతుండగా, సమీపంలో కళాత్మకంగా నిర్మించిన పర్ణశాలలో ఏర్పరచిన 12 హోమ కుండములలో భక్తులు తమ కుటుంబములతో దుర్గా సప్తశతి హోమములు పండితుల పర్యవేక్షణలో ప్రతిరోజు మధ్యహ్నాం నుండి నాలుగు గంటలు మించి జరుపుకున్నారు. ఆ ప్రాంతమంతా వేదపండితుల మంత్రోచ్చారణతో పునీతమయింది. స్వామి యజ్ఞశాలలోని ప్రధాన హోమంలో, పర్ణశాలలో జరుగుతున్న హోమాలలోను పాల్గొనేవారు. సాయంత్ర సమయంలో మహిళా భక్తులు సామూహిక పారాయణగా కమలాలయ దుర్గామంత్రము, లలితా సహస్ర నామ కుంకుమార్చన, నీరాజనం, మంత్రపుష్పం కార్యక్రమాలలో పాల్గొనేవారు. ఉదయం, సాయంత్రం స్వామి భక్తులందరికి తీర్థం ఇచ్చి ప్రతి ఒక్కరికి నుదుటన కుంకుమ, విభూతి పెట్టి ఆశీర్వదించేవారు. ఆఖరు రోజున సుమారు 150 మంది భక్తులు పురోహితుడి ఆధ్వర్యంలో దత్తవ్రతం సామూహికంగా ఆచరించారు. మార్చి 4 వ తేది రాత్రి స్వామికి అవబృథస్నానం జరిపారు. ప్రతి ఒక్కరికి స్వామి శిరస్సు మీద పవిత్ర జలంతో అభిషేకం చేసే అవకాశం లభించింది.

సాంస్కృతిక కార్యక్రమాలలో విశిష్టమైన సాహిత్య సంగీత కార్యక్రమం సాహిత్య సంగీత అభిమానుల హృదయాలను రంజింపజేసింది. స్వరసామ్రాట్, స్వరవీణాపాణి శ్రీ వి.ఎస్.వి.రమణమూర్తి, హైదరాబాద్ వారిచే 'అపూర్వ సప్తస్వర అవధానం' అనే సాహిత్యసంగీత కార్యక్రమం చేయబడింది.

మామూలుగా అవధానాలలో అవధాని సమస్యలను పూరించే విధానంగానే స్వరావధానంలో సాహిత్యపరంగా ప్రతిపాదించిన అంశమును సంగీతపరంగా కోరిన రాగములో అవధాని స్వరపరచి పాడతాడు. ఇది ఒక అరుదైన ప్రత్యేక సంగీత ప్రక్రియ. వ్యక్తియొక్క ధారణకు, 72 మేళకర్త రాగాలు, వాటియొక్క ఇతర ఉపరాగాలకు ముడిపడిన సాహిత్య, సంగీత, గాత్ర ప్రజ్ఞలను ఇది వ్యక్తపరుస్తుంది, పరీక్షిస్తుంది.

స్వరవీణాపాణి మంత్రముగ్ధమైన చురుకుతనంతో ప్రతిపాదించిన ఏడు సాహిత్య అంశములను కోరినటువంటి అరుదైన రాగములలో స్వరపరచి పాడి ప్రేక్షకులను ఆనందింపజేసాడు. సాహిత్య సమన్వయకర్త డా॥ ఎన్. దీక్షితులు, హిందు కాలేజి, గుంటూరు, సంగీత సమన్వయకర్త , సంగీత విద్వాంసులు శ్రీ బి.వెంకటేశ్వరులు, గుంటూరు వీరిరువురి వ్యాఖ్యానాలతో కార్యక్రమం ఎంతో ఆసక్తికరంగా, జ్ఞానప్రదాయకంగా సాగింది. స్వరవీణాపాణి అర్థవంతంగా, భావాత్మకంగా పాట పాడిన ప్రతిసారి ప్రేక్షకుల ప్రశంసాపూర్వక హర్షధ్వానాన్ని పొందాడు.

ఇంకొక సమాచార సంబంధిత కార్యక్రమం స్వామి స్థాపించిన విమ్స్ మాతా శిశు సంరక్షణ వైద్యశాల అందించిన ఉచిత వైద్యసేవల యొక్క వార్షిక నివేదికను డా॥ రాజేశ్వరి సమర్పించారు. 1998 లో 408 మంది రోగులతో ప్రారంభమైన ఉచిత వైద్య సేవ శిబిరం అన్ని సదుపాయములతో కూడిన ఆధునిక ఆస్పత్రిగా 2008 లో రూపుదిద్దుకుని 2018 సంవత్సరంలో 20,829 మందికి ఉచిర వైద్య సేవలను అందించడం జరిగింది. ఆస్పత్రిలో వైద్య శిబిరం ప్రతి నెల జరుపుతున్నారని, మందులు, కళ్ళజోడులు ఉచితంగా ఇస్తున్నారని ఆమె నివేదికలో తెలిపారు. హాస్పటలు సిబ్బంది, ఉద్యోగులు, కార్యకర్తలు అందరు రోగులకు ఉచితంగా చికిత్స అందించి, సర్జరీలు ఏర్పాటు చేసి మందులు ఉచితంగా ఇస్తున్నారు.

స్వామి డాక్టర్లను, సర్జనులను, నర్సులను, కార్యకర్తలను వారి సేవలకు గుర్తింపుగా తగురీతిని సన్మానించారు.

అంతకు పూర్వం ఆసక్తికరమైన వేదసభ, 75 మంది వేద పండితులకు

సత్కారం జరిగింది. ఇంకా సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీమతి కె. గాయత్రి స్వామిని స్తుతిస్తూ కర్ణాటక సంగీత పద్ధతిలో పాటలను మధురంగా పాడారు. శ్రీమతి కె.రమ గారి శిష్యబృందం సంగీత విభావరిగా అనేక కీర్తనలను ఆలపించి అందరికి మనోల్లాసమును కలిగించారు. సర్వ పూజా కార్యక్రమములు ఆచార్య సర్వోపద్రష్ట శ్రీవిద్యోపాసక బ్రహ్మశ్రీ కూనపులి సుబ్రహ్మణ్య శర్మ (ఫణి) గారి ఆధ్వర్యంలో నిర్వహింపబడినాయి.

ఈ వేడుకలలో పాల్గొన్న విశిష్ట అతిథులు మాననీయులు మండలి బుద్ధప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఉపాధ్యక్షులు, శ్రీ శిద్ధా రాఘవరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్యులు, శ్రీ ఎ.శంకరనారాయణ, హైకోర్టు జడ్జి(రిటైర్డ్), శ్రీ వై.టి.నాయుడు అడిషనల్ ఎస్.పి, గుంటూరు అర్బన్, శ్రీ జె. భాస్కర రావు, జాయింట్ డైరక్టరు, ఎసిబి, ఎపి.

**గురూపదేశములు**

మాయకును దయకును భేదమేమో తెలియునా? తల్లిదండ్రులు, సోదరులు, ఆలుబిడ్డలు, మేనల్లుడు, మేనకోడలు మొదలగు తన బంధుమిత్రాదులందు తనకు గల రాగము, ప్రేమ, ఇదియే మాయ. సకల ప్రాణులయందును భగవంతుడు కలడని గ్రహించి సమస్త జీవులను సమానముగా ప్రేమించుటయే దయ అగును.

**- శ్రీ రామకృష్ణ పరమహంస**

# విశ్వయోగి విశ్వంజీ పాదపద్మములకు సమర్పిస్తున్న కవితామాల

స్వామీజీ 75వ సంవత్సరం పుట్టిన రోజున సమర్పించు "భక్తి కుసుమం" అమృతోత్సవ సందర్భమున భువికి దిగివచ్చిన స్వర్గము "విశ్వనగరము". కాంచినవారికి కనులపండుగ. రానివారి మనసునిండా స్వామియే. మనకు భేదాలుకాని స్వామి ఆశీస్సుల్లో భేదాలుండవు. అమృతధారలై విశ్వనగరంలో ప్రేమ అనే అమృతవర్షము కురుస్తున్నది.

75 సంవత్సరాల యోగబాలుడు విశ్వంజీ. 21 సంవత్సరాలు తీవ్రయోగసాధనతో "భగవంతుని" కనుగొని తానే భగవత్స్వరూపమైన తపశ్శాలి.

నా 25 సంవత్సరాల అనుభవంతో స్వామియే నా ఆరాధ్యదైవము. పిలిస్తే పలికే "యోగసౌమ్యవాది".

నీకు ఎన్ని సంపదలున్నాయి అని కాదు సమస్య. నీకు ఎటువంటి ఆటంకాలు, అవరోధాలు ఉన్నాయి అని కాదు ప్రశ్న? నీకు మనశ్శాంతిని ప్రసాదించేది ఎవరు అంటే "విశ్వయోగి విశ్వంజీ మహరాజ్" అనేదే నీ ప్రశ్నకు సమాధానము.

ఎందరు స్వామి దగ్గరకు వచ్చారన్నది కాదు నీవు అకళంకితభక్తితో శరణుకోరినవేళ నీకు హద్దులు లేని ఆత్మశాంతిని, అనురాగమును పంచే యోగ గురువు మన విశ్వంజీ మహరాజ్.

అందరి మనసుల్లో తాను నిలచి, అందరికీ ఒకేరకమైన "యోగ తరంగాలను నింపగల యోగ సంపద"మన విశ్వంజీ. నిరంతరం లేని ఓర్పుతో మన సమస్యలకు తీర్పునిచ్చే 'యోగజడ్జి'. న్యాయశాఖకు అందని తీర్పులను నేర్పుగా అందించే 'యోగకల్పవృక్షము'. నీ మదిలో తాను నిలచి మనలను 'యోగశిల్పాలు'గా తీర్చిదిద్దగల యోగశిల్పచక్రవర్తి. బోధలతో బాధలను పోగొట్టుచూ అనునయాలతో సందేహాలు తీర్చుతూ, అనురాగంతో యోగాన్ని బోధిస్తూ జీవితాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో చెప్పిన యోగచాతుర్యం గల యోగచాణుక్యుడు మన విశ్వంజీ.

ఏ పీఠాధిపతి అయినా, మనదేశకీర్తి ప్రతిష్టల కోసం పీఠాలేర్పాటు చేసుకుంటున్నారు కాని, స్వామి "ప్రపంచశాంతి పతాకము" ఎగరవేయుటకు కంకణము కట్టుకొని తన యోగశక్తి అను ఆయుధముతో అశాంతిని ఖండించి ప్రపంచ శాంతియే లక్ష్యంగా, ధ్యేయంగా నడయాడే దేవుడే అనుటకు ఎట్టి సందేహం లేదు. కాని మనుషులమైన మనము కర్మలతో పుడతాము. మన కర్మలు కరగాలంటే మంచికర్మతోనే కరుగుతుంది. అందుకే స్వామి మన కర్మలను తాను స్వీకరించి, కరిగించి, బుజ్జగించి, మనలను ఒక త్రాటి పై నడిపించుటకు కాని స్వామిజీకి సాధ్యం కానిది లేదు. స్వామి లక్ష్మీపుత్రుడు, తలచుకుంటే ధన, కనక, వాహనాలు వస్తువులకు కొదవేలేదు.

ఒక దత్తాత్రేయకాలంలో జన్మించినందుకు జన్మధన్యత చేసుకొని "ఉడతాభక్తి"తో సేవచేసుకొని తరిద్దాము.

స్వామి పుట్టిన రోజున ఒక మంచిమాట, ఒకమంచి పని, మంచిని పెంచే ప్రేమను పొంది ధన్యులవ్వాలన్నదే నా కోరిక. స్వామి మనకై తపశ్శక్తిని ధారపోస్తూ, సమంగా చూస్తున్నారు. ఆయన చెంతకు వచ్చిన మామూలు మనిషి దగ్గర నుండి, పెద్ద ఆఫీసరైనా సమంగా విభూతి బొట్టుపెట్టి సంస్కరిస్తున్నారు. ఇంతకన్నా స్వామి దైవమే అని చెప్పుటకు వేరే నిదర్శనము అక్కరలేదు. స్వామికి సేవచేసుకొని తరిద్దాము.

ఈ విశ్వనగర వైభవము చరిత్ర పుటలలో నిలిచే రోజుకై మనం పాత్రధారులమవుదాము. ఈ ఆనందము ఎంత సంపదలున్నా పొందలేనిది. స్వామి మన కోసం వేలవేల సంవత్సరాల జన్మదినాలు జరుపుకుంటారు.

విశ్వశాంతి నేతకు శతకోటి నమస్కారాలతో ఏది పొందితే ఇక ఏది పొందవలసిన అవసరం లేదో అదే విశ్వంజీ అనురాగము, ఆశీస్సులు.

ఈ కవితా సుమమాల స్వామి మెడలో సమర్పిస్తూ మీ పాదాల చెంత శాశ్వత ఆనందం పొందాలన్నదే నా కోరిక.

**- విశ్వశివదుర్గ**

# 'అమృతోత్సవ' జన్మదినోత్సవ వేడుకల చిత్రమాలిక





# 'అమృతోత్సవ' జన్మదినోత్సవ వేడుకల
# చిత్రమాలిక





# 'అమృతోత్సవ' జన్మదినోత్సవ వేడుకల చిత్రమాలిక





# 'అమృతోత్సవ' జన్మదినోత్సవ వేడుకల
# చిత్రమాలిక



